www.prajamantalu.com
Praja mantalu, Jagtial

# ప్రజా మంటలు

సంపుటి :5 పేజీలు - 8
సంచిక :03 వెల - రూ. 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 03 మార్చి 2024

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## యాదాద్రి కాదు..యాదగిరిగుట్టనే



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): యాదాద్రి కాదు ఇకపై యాదగిరి గుట్టగా పిలువ బుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. ఆయన శనివారం మీడియాతో మిగతా 2లో..

# 11నుంచి ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

- సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సాయం
- జాగా లేనివారికి భూమితో పాటు రూ.5 లక్షలు
- మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు
- అర్హులైన పేదలకు లబ్ధి జరిగేలా మార్గదర్శకాలు
- విధి విధానాలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మరో గ్యారంటీ అమలుపై కసరత్తు చేస్తున్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇల్లు లేని అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని, అందుకు అనుగుణంగా వెంటనే విధివిధానాలను తయారు చేయాలని సూచించారు. ఈ పథకంలో ఇంటిస్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. అందుకు సంబంధించిన నిబంధనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమావేశంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీల్లో భాగంగా హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మార్చి 11న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి నిబంధనలు, విధి విధానాలు రూపొందించాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదివరకే సొంత స్థలం ఉన్న వారికైతే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు అందించనున్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. ‡ూష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలన్నారు. ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశల వారీగా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని రేవంత్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు. ఏయే దశల్లో ఈ నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి పలు రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని చెప్పారు.

## అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చర్యలు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మిగతా 2లో..



## లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

- 195మందితో జాబితా విడుదల
- వారణాసి నుంచి మోదీ, గాంధీనగర్ నుంచి షా
- దివంగత సుష్మస్వరాజ్ తనయ బాన్సురాకు టిక్కెట్
- గుణ నుంచి జ్యోతిరాదిత్య..పోరుబందర్ నుంచి మన్సూఖ్
- జాబితాలో చోటు దక్కించుకున్న 9మంది తెలంగాణవాసులు

న్యూఢిల్లీ,మార్చి2 (ప్రజా మంటలు): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్ఠానం ప్రకటించింది. 195 మంది అభ్యర్థులు మొదటి జాబితాలో చోటుచేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి మరోసారి పోటీ చేయనున్నారు. అమిత్‌షా గుజరాత్ గాంధీనగర్ నుంచి, సుష్మా స్వరాజ్ కుమార్తె బాన్సుర స్వరాజ్ న్యూఢిల్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయనున్నారు. 34 మంది కేంద్ర మంత్రులు ఈ జాబితాలో చోటుచేసుకున్నారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ నేతలు ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే విడుదల చేశారు. 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 195 స్థానాలకు అభ్యర్థులను సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్‌లో ఖరారు చేసినట్టు తావడే తెలిపారు. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాలో 28 మంది మహిళలు, 47 మంది యువకులు, 18 గిరిజన తెగల అభ్యర్థులు ఉన్నారు. పశ్చిమబెంగాల్ నుంచి 26 మంది అభ్యర్థులను ప్రకటించగా, మిగతా 2లో..

## టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

పలు కేటగిరీల్లో ఆర్టీసికి ఐదు అవార్డులు

హర్షం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం, ఎండి సజ్జన్నార్





హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. మిగతా 2లో..

## భారీగా సిఐల బదిలీలు

హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌ల పరిధిలో సీఐలకు భారీగా స్థానచలనం జరిగింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 63 మంది సీఐ మంది సీఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీ శ్రీనివాస్‌రెడ్డి సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 41 మంది సీఐలను అవినాశ్ మహంతి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల నగర పరిధిలో పోలీసులు ప్రభుత్వం బదిలీలు చేస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల కింద రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 17 మంది ఇన్స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ సీపీ తరుణ్ జోషి బదిలీ చేశారు.

## మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): రోజురోజుకు ఎండ తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులను నడపాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రంలోని బడులను ఒంటిపూట మాత్రమే నిర్వహిస్తారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బడులు ఉదయం 8 గంటలకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12 : 30 గంటల వరకు కొనసాగుతాయి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యాహ్నం 12 : 30 గంటల సమయంలో అందజేస్తారు. పదో తరగతి పరీక్షల సమయంలో పరీక్షాకేంద్రాలున్న బడుల్లో మాత్రం మధ్యాహ్నం పూట స్కూళ్లను నిర్వహిస్తారు. వీరికి తొలుత మధ్యాహ్నం భోజనం అందజేసి ఆ తర్వాత తరగతులు కొనసాగిస్తారు. పది పరీక్షలు ముగిసిన తర్వాత మళ్లీ ఉదయం పూటే ఆయా బడులు నడుస్తాయి.




## కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం - రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ

హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): తెలంగాణ ప్రజలకు మరో కానుక ప్రకటించింది. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి ప్రాంతాల్లో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్లను విస్తరించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వానికి భూములు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణలో ప్రజాసౌకర్యం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 175 ఎకరాల రక్షణశాఖ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మిగతా 2లో..

## హైదరాబాద్‌లో దారుణం..

మ్యాన్‌హోల్లోకి దిగి ముగ్గురు మృతి



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): మార్చి 1న హైదరాబాద్‌లోని కుల్సుంపురా వద్ద మ్యాన్‌హోల్‌ను శుభ్రం చేస్తుండగా ఊపిరాడక ముగ్గురు పారిశుధ్య కార్మికులు మృతి చెందిన ఘటన నగరంలో కలకలం రేపింది. మృతులను ఎం శ్రీనివాస్ (40), వి. హన్మంత్ (42) ఎం. వెంకటేశ్వర్ రావు (40) గా గుర్తించారు. కుల్సుంపురా మిగతా 2లో..


## పదేళ్ల బీఆర్ఎస్ కష్టానికి ఫలితం దక్కింది

రక్షణశాఖ భుమూలా అప్పగింతపై కేటీఆర్



హైదరాబాద్, మార్చి 2 (ప్రజా మంటలు): అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి పదేళ్ల పాటు ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు బీఆర్ఎస్ చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించడం సంతోషంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్–కరీంనగర్ రాజీవ్ రహదారి, హైదరాబాద్–నాగపూర్ జాతీయ రహదారి రూట్లలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇవ్వడానికి కేంద్రం పచ్చజెండా ఊపడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని గుర్తుచేశారు. గత ఏడాది జూలై 31న జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వీటిపై నిర్ణయం తీసుకుందని, దానికి అనుగుణంగా కేంద్రం ఆమోదం తెలపడం హర్షించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. గతంలోనే రక్షణశాఖ తమ ఆధీనంలోని 33 ఎకరాలను కేటాయించిందని, ఇప్పుడు మరో 150 ఎకరాలను కూడా అప్పగించేందుకు ముందుకు రావడంతో స్కైవేల నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని కేటీఆర్ వెల్లడించారు. ఈ రెండు రూట్లలో రక్షణ శాఖ భూములు ఉండటం వల్ల ఇంతకాలం రోడ్ల విస్తరణ సాధ్యం కాకపోవడం, దశాబ్దాల పాటుప్రభుత్వాలు ఫ్లైఓవర్ల నిర్మాణానికి చొరవ తీసుకోకపోవడంతో.. ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇంతకాలం ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. అందుకే 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఈ రెండు మార్గాల్లో ఎలివేటెడ్

## ప్రజా నాడి




## కాళేశ్వరంలో అవినీతి అక్రమాలు నిజం




హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్

## మరింత సులభతరం

కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చిన అమెరికా




వాషింగ్టన్, మార్చి 2 (ప్రజా మంటలు): హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌ను సులభతరం చేసేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధం అయ్యింది. యునైటెడ్ స్టేట్స్ మిగతా 2లో..




ఇడ్లీ ఆర్డర్ ఇచ్చి బాంబ్ పెట్టి వెళ్లిన

## ఆగంతకుడు

రామేశ్వరం పేలుడు కేసుపై సిఎం వెల్లడి


మొదటి పేజీ తరువాయి

# యాదాద్రి కాదు.. యాదగిరిగుట్టనే

**పాతపేరునే కొనసాగిస్తామన్న మంత్రి కోమటిరెడ్డి**

**త్వరలోనే జీవో విడుదల చేస్తామని వెల్లడి**

**కాళేశ్వరానికి చీఫ్ ఇంజనీర్ కెసిఆర్ ఎందుకు వెళ్లలేదని ప్రశ్న**



ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'ఎమ్మెల్యే కేటీఆర్ ఇప్పటికీ తండ్రి కేసీఆర్ చాటు కొడుకే. నేను ఉద్యమాలు చేసి వచ్చాను. మేం జీరో బిల్ ఇచ్చినట్టు.. కేటీఆర్‌కి జీరో నాలెడ్జ్ ఉంది. నాలెడ్జ్ లేని కేటీఆర్ గురించి మాట్లాడడం వృథా. ఫ్లోర్ లీడర్ ఇవ్వకపోతే హరీష్ కూడా బీజేపీలోకి పోతాడు. కాళేశ్వరం కట్టిన చీఫ్ డిజైనర్ కేసీఆర్ మేడిగడ్డ ఎందుకు పోలేదు?. కాళేశ్వరం పనికిరాదని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చింది. ప్రజలే కేసీఆర్‌ను నామరూపాలు లేకుండా చేశారు. ఎంపీ అభ్యర్థులపై అంతర్గత సర్వే జరుగుతోంది. భువనగిరి నుండి పోటీ చేయమని రాహుల్ గాంధీని కోరాను. భువనగిరి, ఖమ్మం, నల్గొండలో.. దక్షిణాదిలో టాప్ మెజార్టీ వస్తుంది. మోదీ కంటే రాహుల్ గాంధీ ఎక్కువ మెజారిటీతో గెలుస్తారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. యాదగిరిగుట్టను కేసీఆర్ సీఎం అయిన తర్వాత అభివృద్ధి చేశారు. యాదాద్రిగా పేరు మార్చారు. కానీ యాదగిరిగుట్టగానే ఎక్కువ మంది పిలుస్తున్నారు. అదేపేరు ఉండాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి తెరపైకి వచ్చింది. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రెండు రోజుల కిందట ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఆలయాన్ని సందర్శిస్తారని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అయిలయ్య వెల్లడించారు. క్షేత్రానికి పూర్వం నుంచి ఉన్న పేరును మార్చడం సరికాదన్న అయిలయ్య.. తిరిగి యాదగిరిగుట్టగా పేరు మార్చే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అయితే యాదగిరిగుట్టగా ఉన్న పేరును మాజీ సీఎం కేసీఆర్ యాదాద్రిగా మారుస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమల వెంకన్న ఆలయం స్థాయిలో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో యాదాద్రి అని నామకరణం చేస్తూ.. ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించి నప్పుడు ప్రకటించారు. యాదాద్రి పేరును చినజీయర్ స్వామి సూచించారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తారనే వార్తలు వచ్చాయి. క్షేత్ర పర్యటనకు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ వచ్చిన సమయంలో యాదగిరిగుట్ట అనే పేరుతోనే ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటనలు విడుదల చేసింది. దీంతో గుడి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మారుస్తున్నారనే వార్తలు వచ్చాయి. అయితే దానిపై ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకుని జీవో విడుదల చేసే అవకాశం ఉంది. యాదాద్రి కాదు ఇకపై యాదగిరిగుట్టగా పిలువబుడుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ త్వరలోనే జీఓ విడుదల చేస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు.

# కాళేశ్వరంలో అవినీతి అక్రమాలు నిజం

**కాగ్, విజిలెన్స్ సంస్థలు నిగ్గు తేల్చాయి**

**అయినా ఎందుకు ఉపేక్షిస్తున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి బండి ప్రశ్న**

**కరీంనగర్,మార్చి 2 (ప్రజా మంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడు తున్నాయని మండి పడ్డారు. శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రజాహిత యాత్రలో భాగంగా జమ్మికుంట మండలం శాయం పేటలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కోరితే కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ జాప్యం చేస్తూ.. 6 గ్యారంటీల అమలు అంశాన్ని పక్కదోవ పట్టిస్తుందని ఆరోపించారు. ఇచ్చిన మాట మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల ను అమలు చేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందన్నారు బండి సంజయ్. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500లకు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారని.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డు కుటుంబాలుంటే.. 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయమన్నారు. వినీతిని కప్పిపుచ్చు కునేందుకు బీఆర్ఎస్ సైతం.. 6 గ్యారంటీల హామీల అమలు కోసం నిలదీయలేక పోతోందని అన్నారు.



హైదరాబాద్ నుండి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం రక్షణ భూములివ్వడం హర్షణీయమని సంజయ్ అన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెడితే కేంద్రం ఏ విధంగా సహకరిస్తుందో.. ఇదే నిదర్శనమన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్.. కేంద్రాన్ని తిట్టడానికే పరిమితమైందే తప్ప ఏనాడూ అభివృద్ధిపై దృష్టి పెట్ట లేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా.. కాంగ్రెస్ ఆరోపణలకే పరిమితమైతే తెలంగాణ ప్రజలు నష్టపోతారన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉందని.. 10 ఏళ్లలో తెలంగాణలో దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా నిధులిచ్చిందని బండి సంజయ్ చెప్పారు. కేంద్రంలో మోదీని మళ్లీ ప్రధానిని చేస్తేనే శక్తివంతమైన భారత్ రూపుదిద్దుకుంటుందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీకి 350కిపైగా ఎంపీ సీట్లు వస్తాయన్నారు. తెలంగాణలో 17కు 17 ఎంపీ సీట్లు గెలుచుకుంటామనే నమ్మకం ఉందని సంజయ్ చెప్పారు.

# ఇడ్లీ ఆర్డర్ ఇచ్చి బాంబ్ పెట్టి వెళ్లిన ఆగంతకుడు

## రామేశ్వరం పేలుడు కేసుపై సిఎం వెల్లడి



**బెంగళూరు,మార్చి2 (ప్రజా మంటలు):** కర్ణాటక రాజధాని బెంగళూరులోని ప్రముఖ రామేశ్వరం కేఫ్‌లో పేలుడు సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటనలో నిందితుడు ప్రెజర్ కుక్కర్ బాంబు వాడాడని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెల్లడించారు. దీనిపై భాజపా రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఈ విషయంలో భాజపా రాజకీయాలు చేస్తోంది. వారి హయాంలో కూడా బాంబు పేలుళ్లు జరిగాయి. అప్పుడు వారు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడ్డారా..? నేను ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. దీనిపై రాజకీయాలు చేయకూడదని అన్నారు. అలాగే ఘటనాస్థలానికి వెళ్లనున్నట్లు చెప్పారు. అలాగే ఈ కేసు గురించి మాట్లాడారు. మాస్క్, క్యాప్ ధరించిన ఓ వ్యక్తి బస్సులో ప్రయాణించి కేఫ్‌కు వచ్చాడు. రవ్వఇడ్లీని ఆర్డర్ చేసుకొని ఒక దగ్గర కూర్చున్నాడు. తర్వాత బాంబుకు టైమర్ సెట్ చేసి, వెళ్లిపోయాడు. అతడు ఎవరో తెలీదు. ఫొటోలు వచ్చాయి. సాధ్యమైనంత త్వరగా నిందితుడిని అదుపులోకి తీసుకుంటాం. పేలుడులో గాయపడిన వ్యక్తులు ప్రస్తుతం కోలుకుంటున్నారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించ పోలీసు అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ ఘటనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ పేలుడులో మొత్తం 10 మంది గాయపడినట్లు చెప్పారు. ఆ నిందితుడి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఇదిలా ఉంటే.. 2022 నవంబర్‌లో మంగళూరులో ఇదే తరహాలో కుక్కర్ బాంబు పేలింది. ఈ రెండు ఘటనల మధ్య ఏదైనా సంబంధం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# హెచ్1- బీ వీసా రిజిస్ట్రేషన్ మరింత సులభతరం

**కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చిన అమెరికా**




సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ విభాగం (యూఎస్‌సీఐఎస్) మైయూఎస్‌సీఐఎస్ పేరుతో కొత్త సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ పద్దతిలో హెచ్-1బీ వీసా ప్రాసెస్ మరింత సులభ తరం అయ్యేలా ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను వినియోగించుకునే సదుపాయాన్ని కల్పించింది. ప్రపంచ వ్యాపంగా ఆయా కంపెనీలు తమ ప్రాజెక్ట్‌ల నిమిత్తం ఉద్యోగుల్ని అమెరికాకు పంపిస్తుంటాయి. ఇందుకోసం ఉద్యోగులు హెచ్-1బీ వీసా తప్పని సరిగా ఉండాలి. ఇప్పుడు ఆ హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రాసెస్ వేగవంతం జరిగేలా చర్యలు తీసుకుంది జోబైడెన్ ప్రభుత్వం. ఇందులో భాగంగా మైయూఎస్‌సీఐఎస్‌లోని ఆర్గనైజేషనల్ అకౌంట్‌లో సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్లు హెచ్1-బీ వీసా రిజిస్ట్రేషన్, హెచ్-1బీ పిటిషన్ ప్రాసెస్ చేయొచ్చు. జోబైడెన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మైయూఎస్‌సీఐఎస్ ఈ కొత్త వీసా పద్దతి హెచ్-1బీ వీసా పిటిషనర్లకు వరంగా మారుతుందని వీసా నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త వీసా ప్రాసెస్‌లో సంస్థలే హెచ్-1బీ ప్రాసెస్ చేసుకోవచ్చు. హెచ్-1బీ రిజిస్ట్రేషన్, పిటిషన్స్‌తో పాటు ఫారమ్ ఐ-907కి సంబంధించిన కార్యకలాపాల్ని చక్కబెట్టుకోవచ్చు. అంతేకాదు మైయూఎస్‌సీఐఎస్ ఉన్న డేటా ఆధారంగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) అధికారులు వలసదారుల అర్హతని బట్టి ఇచ్చే ఇమ్మిగ్రేషన్ ప్రయోజనాలు కల్పించాలా? వద్దా? అనే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటారని యూఎస్‌సీఐఎస్ ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 2024 నుండి సంస్థలు హెచ్-1బీ ఎలక్ట్రానిక్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో పాల్గొనడానికి కొత్త ఆర్గనైజేషనల్ అకౌంట్‌ను క్రియేట్ చేయాలి. 2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ పిటిషన్‌లను ÷ల్ చేయాలనుకుంటున్న వారికి ఈ దశ చాలా అవసరం. ఇందులో కొత్త మొత్తాన్ని చెల్లించి వీసా ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు పొందవచ్చు. ఉదాహరణకు భారతీయులు అమెరికాలో ఏదైనా సంస్థలో పనిచేయాలనే వారికి హెచ్-1బీ వర్క్ పర్మిట్ తప్పని సరి. ఈ హెచ్-1బీ వీసా అప్లయ్ చేయడాన్ని హెచ్-1బీ రిజిస్ట్రేషన్ అంటారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఎంపికైనా అభ్యర్థులకు తర్వాత జరిగే ప్రాసెస్‌ను హెచ్-1బీ పిటిషన్ అని అంటారు.

మొదటి పేజీ తరువాయి

## అంగన్‌వాడీల్లో సిసి కెమెరాల ఏర్పాటు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖపై అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని ఆదేశించారు. కేంద్రాలకు సొంత భవనాలపై దృష్టి సారించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ హాజరు ఉండేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం దుర్వినియోగం జరగకుండా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బయోమెట్రిక్ విధానం ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టిసారించాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## లోక్‌సభ ఎన్నికలకు బిజెపి తొలిజాబితా

### 195మందితో జాబితా విడుదల

మధ్యప్రదేశ్ నుంచి 24 స్థానాలు, గుజరాత్ నుంచి 15 స్థానాలు, రాజస్థాన్-15, కేరళ-12, తెలంగాణ-9 మంది, ఢిల్లీ-5, జమ్మూ-2, ఉత్తరాఖండ్-2, గోవా-1, త్రిపుర-1, అండమాన్ 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎన్డీయేకు 400 సీట్ల లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తుందని, బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని ఈ సందర్భంగా తావడే, అర్జున్ పాండే ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ మోదీ నేతృత్వంలోనే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్టు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల జాబితాపై ఇన్నాళ్ల సస్పెన్స్‌కి తెర దించుతూ బీజేపీ ఫస్ట్ లిస్ట్‌ని విడుదల చేసింది. 195 అభ్యర్థులతో కూడిన ఈ జాబితాని వినోద్ తావడే విడుదల చేశారు. ఈ లిస్ట్‌లో మొత్తం 34 మంది మంత్రులున్నారు. 57 మంది ఓబీసీలకు అవకాశమిచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ నుంచి కిరణ్ రిజిజు బరిలోకి దిగనున్నారు. ఉత్తర ఢిల్లీ నుంచి మనోజ్ తివారి పోటీ చేయనున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి మన్‌సుఖ్ మాండవియ, అసోంలోని దిబ్రుఘర్ నుంచి శర్వానంద్ సోనోవాలా పోటీ చేస్తారని వినోద్ తావడే వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లోని ఉదంపూర్ నుంచి జితేంద్ర సింగ్ పోటీ చేయనున్నారు. త్రిసూర్ నుంచి సురేశ్ గోపీ, పథనం తిట్ట నుంచి ఏకే ఆంటోని బరిలోకి దిగనున్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి జ్యోతిరాదిత్య సింధియా, విదిశా నియోజకవర్గం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ పోటీ చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి నుంచే బరిలోకి దిగనున్నారు. ఎప్పటిలాగే అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీ చేయనున్నారు. దాదాపు 15 రోజులుగా ఈ జాబితాపై మేధోమథనం చేస్తోంది అధిష్ఠానం. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జాబితాని పూర్తిగా పరిశీలించి ఆ తరవాత ఆమోద ముద్ర వేశారు.

## టీఎస్ఆర్టీసీకి జాతీయస్థాయి అవార్డుల పంట

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతి ఏటా అందించే ప్రతిష్టాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులు సంస్థకు వరించాయి. 2022-23 ఏడాదికి గానూ రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, తదితర కేటగిరిల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి.రహదారి భద్రతలో ప్రథమ బహుమతి, ఇంధన సామర్థ్య నిర్వహణ మొఫిషిల్ విభాగంలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని టీఎస్ఆర్టీసీ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరిలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు గాను మరో ప్రథమ బహుమతిని టీఎస్ఆర్టీసీ గెలుచుకుంది. ఐదు అవార్డులను న్యూఢిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేస్తున్నట్లు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. టీఎస్ఆర్టీసీ 5 జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని ఆయన అన్నారు. అవార్డులు వచ్చేలా కృషిచేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను గెలుచుకోవడంతో ప్రజా రవాణా వ్యవస్థలో టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమని ఆయన తెలిపారు. 2022-23లో రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ పురస్కారాలు దక్కాయి. రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ, అర్బన్ విభాగంలో ద్వితీయ బహుమతిని సంస్థ కైవసం చేసుకుంది. సిబ్బంది సంక్షేమం, ఉత్పత్తి కేటగిరీలో ప్రథమ, సాంకేతికత ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించినందుకు మరో ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. ఐదు అవార్డులను న్యూదిల్లీలో ఈ నెల 15న టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు ఏఎస్ఆర్‌టీయూ ప్రకటించింది. జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకోవడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. సంస్థ అభివృద్ధికి, ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషికి ఈ అవార్డులు నిదర్శనమని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో దారుణం..

### మ్యాన్‌హోల్లోకి దిగి ముగ్గురు మృతి

సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. మన్మోహన్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 1న శ్రీనివాస్ మ్యాన్‌హోల్ శుభ్రం చేయాడానికి కవర్ తెరిచాడు. బ్యాలెన్స్ తప్పి అందులో పడిపోయాడు. శ్రీనివాస్‌ను కాపాడేందుకు తోటి కార్మికులు హన్మంత్, వెంకటేశ్వర్‌రావు మ్యాన్‌హోల్‌లోకి దిగారు. అయితే వారు విషవాయువు పీల్చి స్పృహతప్పి పడిపోయారు. దీంతో వీరు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. కాగా.. వారిని ఆదుకునేందుకు ప్రయత్నించిన మరో కార్మికుడు జీవన్ రాజ్ విషవాయువు పీల్చడంతో అస్వస్థతకు గురయ్యాడు. బాధితులు అయ్యప్ప ఇన్‌ఫ్రా కాంట్రాక్టు ఏజెన్సీ రోజువారీ వేతనంపై పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ అయ్యప్ప ఇన్‌ఫ్రా తమ కార్మికులకు శ్వాస మాస్క్‌లు అందించడంలో విఫలమైందని, ఇది ముగ్గురు వ్యక్తుల మరణానికి దారితీసిందని బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పారిశుధ్య కార్మికుల మృతిపై కాంట్రాక్టు ఏజెన్సీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పదేళ్ల బీఆర్ఎస్ కష్టానికి ఫలితం దక్కింది

**రక్షణశాఖ భుములా అప్పగింతపై కేటీఆర్**

ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అనేక కీలక ప్రణాళికలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అన్ని నిరంతర సంప్రదింపులు జరిపామని తెలిపారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతి సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు.. తాను, ఇతర మంత్రులు, ఎంపీలు ఢిల్లీ పెద్దలను కలిసి వినతిపత్రాలు అందజేశామని, ప్రతి సందర్భంలో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అన్ని రకాల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, వారు లేవనెత్తిన ప్రశ్నలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. హైదరాబాద్‌లోని రక్షణ శాఖ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి మార్గం సుగమం కావడంతో ఇక ఆయా రూట్లలో వచ్చి వెళ్లే ప్రజలకు పూర్తిగా ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరిపోతాయని కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు గత బీఆర్ఎస్ పదేళ్ల పాటు చేసిన పోరాటంలో భాగస్వాములైన అధికారులకు, యంత్రాంగానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఏ ఒక్కరి వల్లనో ఇది సాధ్యం కాలేదని, ఇది సమిష్టి విజయమని స్పష్టంచేశారు. ఎల్బీనగర్ తో పాటు.. ఇతర రూట్లలో ఇలాంటి అడ్డంకులు లేకపోవడంతో%ొా% గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. యుద్ధప్రాతిపదికన అనేక ఫ్లైఓవర్ల నిర్మాణాలు పూర్తిచేయగలిగామని గుర్తుచేశారు.తమ పాలనలో మెరుపు వేగంతో నిర్మించిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్ ల వల్ల హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు శాశ్వతంగా తీరిపోయాయని కేటీఆర్ స్పష్టంచేశారు. తాజాగా జేబీఎస్ నుంచి శామీర్ పేట, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ రూట్లలో రెండు ఫ్లై ఓవర్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన నేపథ్యంలో.. ఇక రాష్ట్ర ప్రభుత్వం వీటి నిర్మాణాలను అత్యధిక ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకుని పనులు చేపట్టాలని కోరారు. దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభించిన నేపథ్యంలో.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి వల్ల హైదరాబాద్ నలుదిశలా విస్తరించడంతో పాటు.. ప్రతి రూట్‌లోనూ ప్రగతిపథంలో దూసుకుపోవడానికి మార్గం సుగమమవుతుందని వెల్లడించారు. ఇన్నాళ్లకు తమ పోరాటాన్ని గుర్తించి దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు కేటీఆర్ ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## కంటోన్మెంట్ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత!

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**రక్షణశాఖ భూమిని బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ**

కారణంగా.. 44వ నెంబరు జాతీయ రహదారి (కామారెడ్డి మార్గంలో), ఒకటో నెంబరు రాష్ట్ర రహదారి (సిద్దిపేట మార్గంలో) ఎలివేటెడ్ కారిడార్లు, టన్నెళ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు చాలా సౌకర్యం కలగనుంది. మౌలికవసతుల కల్పన ద్వారా ప్రజాజీవనాన్ని సులభతరం చేసేందుకు గత పదేళ్లుగా ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజలకు అందిస్తున్న గ్యారంటీకి ఇదొక ఉదాహరణ అంటూ కొనియాడారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. కంటోన్మెంట్ బోర్డు భూములు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు కేంద్ర మంత్రి. అసలు జంటనగరాల్లో కంటోన్మెంట్ కలహం ఈ నాటిది కాదు. ఏళ్లుగా అక్కడి ప్రజలు నరకం చూస్తున్నారు. ఎప్పుడూ రోడ్లు మూస్తారో తెలియదు. ఎప్పుడు తెరుస్తారో తెలియదు. వాళ్లు చెప్పిందే శాసనం. చేసిందే శాసనం అన్నట్టుగా ఉంటుంది పరిస్థితి. కంటోన్మెంట్ రోడ్లు తెరిస్తే భాగ్యం.. లేదంటే చుట్టుపక్కల జనాల దౌర్భాగ్యం. కంటోన్మెంట్ రహదారులు తెలిచి ఉంటే%ొా% ఎర్లీ జర్నీ%ొా% లేదంటే లేట్ జర్నీ. దీనికి అలవాటు పడిపోయారు జనం. గతంలో కంటోన్మెంట్ ఏరియాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు సైతం పేలాయి. దాదాపు 10వేల ఎకరాలు విస్తరించిన కంటోన్మెంట్ ఏరియాలో మూడు వేల ఎకరాల స్థలంలో సాధారణ ప్రజలు నివాసం ఉంటున్నారు. మిగతా ఏడు వేల ఎకరాల స్థలం ఆర్మీ, రైల్వే, కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలో ఉంటుంది. రోజు లక్ష మంది వరకు కంటోన్మెంట్ రోడ్ ద్వారా ప్రయాణం చేస్తుంటారు. నగరం నడిబొడ్డున ఉన్నా%ొా% అభివృద్ధికి మాత్రం చాలా ఉన్నామని కంటోన్మెంట్ పరిసర ప్రజలు చెబుతున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. కంటోన్మెంట్ పరిధిలోని భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## మేడిగడ్డపై ముందే ఎందుకు మేల్కోలేదు

**నిర్వాసితుల గురించి ఎందుకు మాట్లాడలేదు**

**కాళేశ్వరంపై కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి**

**నిపుణుల సూచనల మేరకే మేడిగడ్డ మరమ్మత్తులు**

**మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**

**మంథని, మార్చి 2 (ప్రజా మంటలు):** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి కాకముందే.. ఆరు గ్యారంటీల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సబ్సిడీ గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్‌ను అమల్లోకి తీసుకొచ్చామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. హామీల అమలు భారాస నేతలకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా మంథనిలో 'గృహ జ్యోతి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు చుక్కనీరు రాలేదన్నారు. ఇప్పటికైనా భారాస నేతలు మేడిగడ్డను సందర్శించారు. ప్రాజెక్టు సురక్షితం కాదని మేం కాదు.. జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులే చెప్పారు. దీని నిర్మాణానికి రూపకల్పన చేసిన కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ మరమ్మతులు నిపుణుల సూచన మేరకు జరుగుతాయి. వారు వీరు చెప్పారని.. సలహాలపై మరమ్మతులు చేపడితే ప్రాజెక్టు మళ్లీ కుంగిపోతుంది. ఇంజినీర్లు, నిపుణుల సూచనల కోసం ప్రభుత్వం వేచిచూస్తుందని శ్రీధర్‌బాబు తెలిపారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వెళ్లాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రాజెక్ట్ సందర్శనలో కనీసం భూ నిర్వాసితుల సమస్యలపై ఎందుకు మాట్లాడ లేదన్నారు. మేడిగడ్డ నష్టానికి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉండగా కాళేశ్వరం ప్రాజెక్ట్ రక్షణ, మరమ్మత్తుల కోసం చర్యలు ఎందుకు చేపట్టలేదో కేటీఆర్ ప్రజలకు చెప్పాలన్నారు. ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందలేన్నారు. ప్రాజెక్ట్ రక్షణ చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఇంజినీర్ల సూచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. విడతల వారీగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. మంథని వద్ద రెండు జిల్లాలో పరిధిలో గోదావరిపై బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి: స్పీకర్



హైదరాబాద్,మార్చి2 (ప్రజా మంటలు): అసెంబ్లీ సమావేశాలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో దివంగత స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళలో శాసనసభ సరిగా నిర్వహించలేదన్నారు. ప్రజలకు శాసనసభలో ఏం అవుతుందో కూడా తెలియకపోయేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను మాట్లాడనివ్వలేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వంలో శాసనసభలో డిబేట్ జరుగుతోందన్నారు. శాసనసభ డిబేట్లను కోట్లాది మంది చూస్తున్నారన్నారు. చిన్న పిల్లలు కూడా శాసనసభలో జరుగుతున్న సమావేశాలపై చర్చించుకుంటున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీపాదరావు గురించి మాట్లాడుతూ... శ్రీపాదరావు అసెంబ్లీలో ఉన్న సమయంలో తాను లేనందుకు బాధగా ఉంటుందన్నారు. శాసనసభ ఉన్నంత వరకు శ్రీపాద రావుని స్మరించుకుంటూనే ఉందామని స్పీకర్ చెప్పుకొచ్చారు.

# ప్రజల హృదయాల్లో శ్రీపాదరావుది చిరస్థానం

### ఆయన సేవలు ఎప్పటికీ మరచిపోలేనిది : జయంతి సభలో వక్తల నివాళి

హనుమకొండ,మార్చి2 (ప్రజా మంటలు): ఎన్నో పదవి బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అందించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి డాక్టర్ బండా ప్రకాష్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంతో పాటు ప్రజలకు అనేక సేవలను అందించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా పనిచేయడం గొప్ప విషయమని, శాసనసభను నడిపించడంలో స్పీకర్ గా శ్రీపాదరావు హుందాగా వ్యవహరించారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మానవతా విలువలో ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచారని, ఆయన అందించిన సేవలను స్మరించుకోవడం సముచిత మన్నారు. శ్రీపాద రావు కు ఉమ్మడి వరంగల్ జిల్లాతో అనుబంధం ఉందని, గతంలో తనకు కూడా వారితో కలిసి కొన్నిసార్లు పని చేసే అవకాశం కలిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సర్పంచిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, ఎన్నో పదవి బాధ్యతలను చేపట్టి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. రాజకీయ విలువలను కాపాడిన గొప్ప వ్యక్తి శ్రీపాదరావు అని పేర్కొన్నారు. ఆయన తనయుడైన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రజలకు గుర్తుండిపోయేలా శ్రీపాదరావు సేవలు చేశారని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, స్పీకర్ గా శ్రీపాదరావు ఆదర్శంగా నిలిచారని ఉన్నారు. ఆయన అందించిన సేవలు ఆదర్శనీయంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాకారులు శ్రీపాదరావు అందించిన సేవలను గుర్తు చేస్తూ పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, డిఆర్ఓ వై.వి. గణెలిష్, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ఓ వసంతలక్ష్మి, అగ్రికల్చర్ జేడి రవీందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, ఇతర ఉన్నతాధి కారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా కోరుట్ల ఎ.ఎస్.ఐ. రాజేందర్ గుండెపోటుతో మృతి. గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.




జగిత్యాల పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ గా బాధ్యతలు చేపట్టిన పద్మశాలి ముద్దుబిడ్డ సూరం వేణుగోపాల్

# అభివృద్ధి చెందుతున్న భారత్‌కు మోడీ గ్యారెంటీ

### మేనిఫెస్టో రూపకల్పన కోసం ప్రజాభిప్రాయం

### పోస్టర్‌ను ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి2 (ప్రజా మంటలు): అభివృద్ధి చెందుతున్న భారతావనికి మోదీ గ్యారంటీ.. మరోసారి మన మోదీ సర్కార్ పోస్టర్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల కోసం రూపొందించే మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తాం అని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనల మేరకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అభిప్రాయ సేకరణ కోసం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప పత్రంను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ మహాసభల సందర్భంగా వచ్చే 5 సంవత్సరాలకుగానూ ఒక ఎజెండాను రూపొందించాలని నిర్ణయించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ స్వతంత్రంగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయేకు 400 సీట్లను చేరుకోవడమే లక్ష్యం అని కిషన్ రెడ్డి అన్నారు . విజయ సంకల్ప యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని, తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నారు. బీజేపీ జెండాను చూడగానే ప్రజలే స్వచ్ఛందంగా.. 'ఇదే మన మోదీ గ్యారంటీ' అని చెబుతున్నారని పేర్కొన్నారు. విజయసంకల్ప యాత్ర 5 విభాగాలుగా కొనసాగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. కొమురంభీమ్ క్లస్టర్, శ్రీ రాజరాజేశ్వర క్లస్టర్, భాగ్యలక్ష్మి క్లస్టర్, కాకతీయ-భద్రకాళి క్లస్టర్, కృష్ణమ్మ క్లస్టర్ల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విజయసంకల్ప యాత్రలు జరుగుతున్నాయి. బీజేపీ యాత్రలలో జాతీయ నేతలు, కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, అనేక మంది నాయకులు యాత్రలో పాల్గొన్నారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, విప్లవాత్మక నిర్ణయాలు, సాధించిన ప్రగతిని ప్రజల ముందు వివరిస్తున్నాం.. రెట్టింపు ఉత్సాహంతో యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలు ఆశించినట్లుగా 2047లో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా, విశ్వగురు స్థానంలో నిలిపేలా కృషిచేయాలన్నారు. అవినీతి రహిత ప్రభుత్వం, నిస్వార్థంగా సేవ చేసే నాయకత్వం, అన్ని రంగాల్లో విద్య, వైద్యం సౌకర్యాలను మెరుగుపర్చి, ఉపాధి అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. విద్య, ఉపాధి, పెట్టుబడుల కోసం ప్రపంచంలో భారతదేశం మార్క్ గా నిలవాలన్నారు. కిషన్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్నారు. మా పార్టీ ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో - సంకల్ప్ పత్ర కోసం ప్రజాభిప్రాయ సేకరణ కోసం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం. భిన్న రంగాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేలా 'వికసిత్ భారత్ మోదీ కీ గ్యారంటీ' అనే పేరుతో ప్రజాభిప్రాయ సేకరణకు కార్యక్రమాన్ని రూపొందించాం.ప్రజల అభిప్రాయాలను



తెలుసుకునేందుకు నేరుగా ప్రజలతో, గ్రూపుల సమావేశాలు, ఇంటింటికీ వెళ్లడం, వివిధ ప్రోగ్రామ్ సెల్స్, పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాలు, డిజిటల్ మాధ్యమం, నమో యాప్, మిస్ కాల్ నెంబరు, సోషల్ మీడియా (వాట్సాప్) ద్వారా.. ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తాం. పార్లమెంటు నియోజకవర్గ



స్థాయిలో మార్చి 15 వరకు జరిగే ఈ కార్యక్రమం చేపడతాం. ఆయా వర్గాల అభిప్రాయాలను ఢిల్లీలోని ఎలక్షన్ మేనిఫెస్టో కమిటీకి చేరవేస్తామని' చెప్పారు. ఇదిలావుంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 4, 5 తేదీలో ప్రధాని పర్యటన సాగనుంది. ప్రధాని పర్యటనపై తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయని తెలిపారు. ప్రధాని రాష్ట్రానికొస్తే.. గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయమని.. అయితే ఈ సంప్రదాయాన్ని మాజీ సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని మండిపడ్డారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి స్వాగతం పలకాలని కోరుకుంటున్నానని... వస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. 4న రాష్ట్రానికి పీఎం మోదీ వస్తున్నారని తెలిపారు. 4న ఆదిలాబాద్‌లో 6వేల 600కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి.. బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 5న సంగారెడ్డిలో 9వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.. బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారన్నారు. మేడిగడ్డకు అందరి కంటే ముందు తామే వెళ్లామని... మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ సరైనదే అని చెప్పుకొచ్చారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్‌ను పొలిటికల్ రిపోర్ట్ అంటూ బీఆర్ఎస్ చేసిన కామెంట్స్‌ను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.



# మేడిగడ్డపై ఇంకెన్నాళ్లీ అబద్ధపు ప్రచారాలు

### తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే

### పీసీసీ ఉపాధ్యక్షులు నిరంజన్

హైదరాబాద్,మార్చి2 (ప్రజా మంటలు): కేసీఆర్ మెడకు కాళేశ్వరం ఉచ్చు బిగుస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. అబద్దాలు చెప్పి ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు.గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ మేడిగడ్డ టూర్ పెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక సైతం ఇతర బ్లాక్ లకు ప్రమాదం ఉందని చెప్పిందని గుర్తు చేశారు. అన్నారం, సుందిల్ల బ్యారేజీలు ఇదే పద్దతిలో కట్టారని, వాటికి ప్రమాద ఉండొచ్చు అని నివేదిక ఇచ్చిందన్నారు. మేడిగడ్డకు తొందరగా రిపేర్స్ చేయాలని కేటీఆర్ కోరుతున్నాం న్నారు. 1.65 కిలో మీటర్ల బ్యారేజి ఉంటే 50 మీటర్లు దెబ్బతిన్నదని నిన్నటి పర్యటనలో ఒప్పుకున్నారని ఆయన తెలిపారు.హరీశ్ రావు కూడా తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అపర మేథావి అని టోపీ పెట్టుకొని ఎన్నోసార్లు బ్యారేజి దగ్గరకి వెళ్లారని ఎద్దేవా చేశారు. సబ్ కాంట్రాక్టర్లు ఎవరూ లేరని ఎల్ అండ్ టీ వాళ్లే నిర్మాణం చేపట్టారని రికార్డ్స్ చెప్తున్నా యన్నారు. లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణా ప్రజలను మోసం చేసిన వాళ్లకు ఖచ్చితంగా శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు.

# 1000 అమృత్ భారత్ రైళ్ల తయారీ

### రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి




న్యూఢిల్లీ, మార్చి2 (ప్రజా మంటలు): రానున్న కొన్నేళ్లలో భారతీయ రైల్వే దాదాపు 1000 అధునాతన 'అమృత్ భారత్ రైళ్లను తయారుచేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అలాగే గంటకు గరిష్ఠంగా 250 కి.మీ. వేగంతో నడిచే రైళ్లను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. 'పీటీఐ' వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ వివరాలు చెప్పారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా-హావ్‌డా నగరాలను కలుపుతూ.. దేశంలోనే తొలిసారి నదీగర్భంలో నిర్మించిన మెట్రో మార్గాన్ని ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 6న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు."భారతీయ రైల్వే ఏటా 700 కోట్ల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చుతోంది. ప్రయాణాల విషయంలో ఒకరికి రూ.100 ఖర్చవుతుండగా.. రూ.45 మాత్రమే వసూలు చేస్తున్నాం. అమృత్ భారత్ రైళ్లు.. కేవలం రూ.454 ఖర్చుతో 1,000 కి.మీ. ప్రయాణాన్ని అందిస్తాయి" అని రైల్వే మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 'వందే భారత్' రైళ్ల ఎగుమతి ప్రారంభమవుతుందన్నారు. "యువతలో 'వందే భారత్' బాగా ప్రాచుర్యం పొందింది. ప్రతీవారం ఓ రైలు పట్టాలెక్కుతోంది. రాబోయే కొన్నేళ్లలో 400 నుంచి 500 వరకు ఈ రైళ్లను తయారుచేస్తాం" అని వెల్లడించారు.కోల్‌కతా 'ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ (మెట్రో లైన్-2)'లో భాగంగా హుగ్లీ నదికి తూర్పు తీరంలో మహాకరణ్, పశ్చిమతీరంలో హావ్‌డా మెట్రోస్టేషన్‌లు నిర్మించారు. ఈ రెండింటిని కలుపుతూ నదీ మట్టానికి 32 మీటర్ల లోతులో, 520 మీటర్ల పొడవునా మెట్రో మార్గాన్ని నిర్మించారు. ఈ మార్గం ప్రారంభంతో కోల్‌కతాలోని టెగోరియా స్టేషన్ నుంచి హుగ్లీ నదికి అవతలి హావ్‌డా మైదాన్ వరకు మెట్రో సేవలు అందుబాటులోకి వస్తాయి. భూఉపరితలానికి 33 మీటర్ల దిగువనున్న హావ్‌డా మెట్రో స్టేషన్.. దేశంలోనే అతిలోతైన భూగర్భ మెట్రో స్టేషన్‌గా గుర్తింపు పొందింది.

# అమెరికాలో మరో భారతీయుడి హత్య


### కూచిపూడి డ్యాన్సర్‌ను హత్య చేసిన దుండగులు



హైదరాబాద్,మార్చి2 (ప్రజా మంటలు): అమెరికాలో మరో భారతీయుడు దారుణ హత్యకు గురయ్యాడు. ప్రముఖ కూచిపూడి డ్యాన్సర్ అమర్‌నాథ్ ఘోష్‌ని గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. మిసౌరిలో ఈ హత్య జరిగింది. ఈవినింగ్ వాక్‌కి వెళ్లిన సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి ఆయనపై దాడి చేసి గన్‌తో షూట్ చేశారు. అక్కడికక్కడే కుప్పు కూలి ప్రాణాలొదిలారు అమర్‌నాథ్ ఘోష్. సెయింట్ లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీలో డ్యాన్స్‌లో మాస్టర్స్ చేస్తున్నారు. చికాగోలోని ఇండియన్ కాన్సులేట్ ఈ ఘటనపై స్పందించింది. ఎప్పటికప్పుడు విచారణకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటున్నామని స్పష్టం చేసింది. స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు వివరించింది. 'మిసౌరిలో కూచిపూడి డ్యాన్సర్ అమర్‌నాథ్ ఘోష్ ఇలా హత్యకు గురి కావడం బాధాకరం. వాళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఫోరెన్సిక్ టీమ్ కూడా విచారణ చేపడుతోంది. వాళ్లతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నాం. అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామని ఇండియన్ ఎంబసీ తెలిపింది. టీవీ యాక్టర్ దేవొలీనా భట్టచటర్జీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టడం వల్ల అమర్‌నాథ్ ఘోష్ హత్య విషయం అందరికీ తెలిసింది. ప్రధాని నరేంద్ర మోదీ సాయం కోరుతూ పోస్ట్ పెట్టారు. తన స్నేహితుడు అమర్‌నాథ్‌ని దారుణంగా కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నా స్నేహితుడు అమర్‌నాథ్ ఘోష్ దారుణంగా హత్యకు గురయ్యాడు. మూడేళ్ల క్రితమే అతని తల్లి చనిపోయింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాడు. ఇప్పుడు అమర్ కూడా చనిపోయాడు. ఇప్పుడతని కుటుంబంలో ఎవరూ మిగలకుండా పోయారు. ఇప్పటి వరకూ ఎవరు చంపారన్న వివరాలు ఏమీ తెలియలేదు. కోల్‌కత్తాకి చెందిన అమర్‌నాథ్ చాలా గొప్ప డ్యాన్సర్. ప్రస్తుతం డ్యాన్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నాడు. ఈవినింగ్ వాక్ చేస్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారని భట్టచటర్జీ తెలిపారు.

# పాత స్కీం పునరుద్ధరణకై రైల్వే ఉద్యోగుల సమ్మె సైరన్

### మే1నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్న ఉద్యోగులు



న్యూఢిల్లీ, మార్చి2 (ప్రజా మంటలు): సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు రైల్వే సర్వీస్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయి. అలాంటి ప్రయాణికులను తమతమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరవేస్తూ..ప్రయాణికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని.. ఎక్కడ ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా..రైల్వే ఉద్యోగులు, కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిక్షించాలని కోరుకుంటూ గతకొంతకాలంగా పాత స్కీంని పునరుద్ధరించాలనే అప్పీల్‌ను ప్రభుత్వం ముందు ఉంచారు. అయినా సరే కేంద్రం తమ సమస్యలను పరిష్కరించలేదని రైల్వే ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించేందుకు రెడీ అవుతున్నారు. రైల్వే ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంని పునరుద్ధరించకపోతే మే నుండి అన్ని రైళ్ల సర్వీసులనూ నిలిపివేస్తామని రైల్వే ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్య వేదిక జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ఓపిఎస్) కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. జెఎఫ్ఆర్ఓపిఎస్ కోర్ కమిటీ సమావేశంలో మే 1, 2024 అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నుండి ఓపీఎస్ కోసం నిరవధిక సమ్మెను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు కన్వీనర్, ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా తెలిపారు. అంతేకాకుండా ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ కూడా భాగస్వామ్యం కావాలంటూ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. నూతన పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్) స్థానంలో నిర్వచించబడిన హామీతో కూడిన పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని ఎంతోకాలంగా రైల్వే ఉద్యోగులందరూ కోరుతున్నా ప్రభుత్వం మాత్రం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇప్పుడు ప్రత్యక్ష చర్యకు దిగడం మినహా..మరో మార్గం లేదని జెఎఫ్ఆర్ఒపిఎస్ కన్వీనర్, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. జెఆఫ్ఆర్ఒపిఎస్ ఆధ్వర్యంలో వివిధ ఫెడరేషన్ల ప్రతినిధులు సంయుక్తంగా ఈనెల 19న అధికారికంగా రైల్వే మంత్రిత్వ శాఖకు సమ్మె నోటీసు అందజేయనున్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే నాటి నుంచి దేశవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమ్మెలో రైల్వే ఉద్యోగులు, కార్మికులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు, సంఘాలు కూడా పాల్గొంటాయని ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మిశ్రా తెలిపారు. సమ్మె నోటీసును ఇవ్వడానికి అన్ని రాజ్యాంగ సంస్థలు తగు చర్యలు తీసుకోవాలని,, అన్నిరకాల సన్నాహాలు చేయాలని జెఆఫ్ఆర్ఒపిఎస్ కోరింది. ఒపిఎస్ కార్మికుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిందని, నూతన పెన్షన్ పథకం ఉద్యోగుల, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోదని మిశ్రా విమర్శించారు.ఈ సమ్మెలో ప్రభుత్వ సంఘాలు భాగం కానున్నాయని పేర్కొన్నారు. కార్మికుల ప్రయోజనాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు శివగోపాల్ మిశ్రా వివరించారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ సంస్థ అయిన రైల్వేలో సమ్మె అనడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులందరూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఏదేమైనా రైల్వే ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని రైల్వే ప్రయాణికులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన

### బిజెపికి 350 సీట్లు ఖాయం

### బండి

హుజూరాబాద్, మార్చి2 (ప్రజా మంటలు): ప్రజాహిత యాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందని భాజపా ఎంపీ బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్‌లోని శాయంపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాకు 350కి పైగా సీట్లు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణలో అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటామనే నమ్మకం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్, రామగుండం రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణశాఖ భూములివ్వడం హర్షణీయమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలుచేసి తీరాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. తెల్ల రేషన్ కార్డు ఉన్నా.. రూ.500కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులో కోత పెడుతున్నారు. 90 లక్షల వరకు రేషన్ కార్డు కుటుంబాలుంటే.. వాటిలో 50 లక్షల కుటుంబాలకు కోత పెట్టడం అన్యాయం. కాంగ్రెస్, భారాస కుమ్మక్కై దొంగాట ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కాగ్, విజిలెన్స్ సంస్థలు తేల్చినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?' అని బండి సంజయ్ ప్రశ్నించారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు పీవీ నర్సింహారావు

### తలసాని శ్రీనివాస్ యాదవ్




హైదరాబాద్,మార్చి2 (ప్రజా మంటలు): దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహా రావు అని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా శనివారం బేగంపేటలోని పీవీ నర్సింహారావు భవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పీవీ నర్సింహా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీవీ ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పీవీ నర్సింహారావుకు భారతరత్న ప్రకటించడం దేశానికే గర్వకారణం అన్నారు. పీవీ నర్సింహా రావుకు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన గౌరవం భారతరత్న అని పేర్కొన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు అందించారని గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత కూడా పీవీకే దక్కుతుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.దేశ ప్రధానమంత్రిగా పని చేసిన ఏకైక తెలుగు వ్యక్తి కూడా పీవీ నర్సింహా రావు అన్నారు. దేశంలో 17 భాషలు మాట్లాడ గలిగే ఒకే ఒక్కరు పీవీ అన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య రంగాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తన పరిపాలన దక్షతతో ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పారని, అలాంటి మహనీయుడికి భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము అనేక సార్లు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం కూడా నర్సింహా రావు శతజయంతిని సంవత్సరం పాటు ఎంతో గొప్పగా నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. మరణించిన తర్వాత కూడా ప్రజల మనసుల్లో కొందరు మాత్రమే నిలిచిపోతారని, అందులో పీవీ నర్సింహారావు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పీవీ కుమారుడు ప్రభాకర్ రావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో కానరాని చిత్తశుద్ధి !

బిజెపి పాలనలో ధరల పెరుగుదల, పన్నుల వాయింపు తప్ప మోడీ వల్ల కలిగిన లాభమేమిటో బిజెపి నేతలు చర్చించాలి. అదేపనిగా స్వామిభక్తి ప్రదర్శించి డబ్బా కొట్టడం మానుకోవాలి. గ్యాస్, పెట్రోలు ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు, జిఎస్టీ రూపంలో పడుతున్న పన్నులు తదితర సమస్యలపై చర్చించ డంలో బిజెపి శ్రేణులు పూర్తిగా విఫలం అయ్యాయి. గ్యాస్, పెట్రో ధరలు కూడా ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారు. ఇందులో కిటుకేమి టంటే ... ప్రతిసారీ ఎన్నికలు అయ్యాక మెల్లగా పెంచడం అలవాటు చేసుకున్నారు. దీనినే దొంగదెబ్బతీయడం అంటారు. వేదాలు వల్లిస్తున్న బిజెపి నేతలు ఇలా దొంగదెబ్బ తీయడం అలవాటు చేసుకుంది. ఏ పని చేయకున్నా..జిఎస్టీ వాతలు, ధరల పెంపులో ఆరితేరింది. సమస్యల ను పరిష్కరించకుండా నాన్చివేయడంలోనూ దానిని మించిన పార్టీ మరోటి ఉండదు. దేశంలో ధరలు పెంచాల్సి వచ్చినప్పుడు ఎంత కటువుగా ఉంటున్నారో సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అంతే కటువుగా ఉంటే మంచిది. సమస్యలను సమస్యలుగా చూడడం బిజెపి అలవాటు చేసుకోవాలి. పెట్రో, గ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి రావాలి. నదీజలాలు ప్రజలకు అందాలి. ఈ విధానం అవలంబించ కుంటే దేశం మరింతగా వెనక్కిపోతుందని గుర్తించాలి. విభజన సమస్యలు,నీటి పంపకాలు, విద్యుత్ సంకెళ్లు ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి నేతలు అమోఘమైన తెలివి తేటలతో రాజ్యం ఏలుతున్నారు. ఇంతగా దోఖా చేస్తున్న వీరు తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో దూకుడు పెంచారు. మరి వీరు సమస్యలపై మాట్లాడకుండా ఎదురుదాడితో వస్తున్నారు. కేవలం రాష్ట్రాల పాలనపై దుమ్మెత్తి పోయడం ద్వారా అధికారంలోకి రావడమే వీరి ప్రధాన ఎజెండగా మారింది. పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచడమే కాదు...దేశంలో నీటి సమస్యలను, విద్యుత్ సమస్యలను తీర్చడంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీనీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని వస్తామని చెప్పిన మోడీ అందులో పూర్తిగా విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేధిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయరాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణ పూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది.




దీనికితోడు అప్పర్ భద్రకు అనుమతి ఇవ్వడంతో ఇప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందన్న ఆందోళన వస్తోంది. అప్పర్ భద్రకు నిధులు కూడా కేటాయించారు. ఈ క్రమంలో ఎగువన కృష్ణాకు వరదలు వస్తే తప్ప దిగువన ఉన్న తెలుగు రాష్ట్రాలకు నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడు కుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణిం చాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్దాలకు అడ్డుకట్ట వేయాలి. నదీ జలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని నదుల అనుసంధా నానికి పూనుకోవాలి. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టును కేంద్రం పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కలు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట సమస్యమరింత జటిలం అయ్యింది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. నిజానికి ఈ పంచాయితీలను కేంద్రం తెంచాలి. కానీ కేంద్రం గోడవాటం పిల్లిలాగా వ్యవహరిస్తోంది.




## ఏ ఎండకా గొడుగు పట్టే మమతా

### మండిపడ్డ బెంగాల్ బిజెపి ఎంపి

కోల్ కతా,మార్చి2 (ప్రజా మంటలు): పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీపై భారతీయ జనతా పార్టీ వ్రస్థాయిలో విరుచుకుపడింది. సమయానికి అనుకూలంగా నడుచుకోవడంతో దీదీ నంబర్ వన్ అని మండిపడింది. 'అవసరానికి అనుగుణంగా మమతా బెనర్జీ వ్యవహరిస్తారు. గతంలో పశ్చిమ బెంగాల్‌కు ప్రధాని మోదీ వచ్చిన సమయంలో లెక్క చేయలేదు. ఈ రోజు మాత్రం ప్రధాని మోదీతో భేటీ అయ్యేందుకు అవుతున్నారు. టీఎంసీ పార్టీకి చెందిన నేత షేక్ షాజహాన్ చుట్టూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగుస్తోంది. షాజహాన్ అరెస్ట్ అయిన తర్వాత పార్టీలో గందరగోళం నెలకొంది. పార్టీని, షాజహాన్‌ను రక్షించుకోవాల్సిన అవసరం మమతా బెనర్జీపై ఉంది. పార్టీని కాపాడుకోని, నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. అందుకోసమే ప్రధాని మోదీతో మమతా బెనర్జీ సమావేశం అవుతున్నారు అని' బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మమతా బెనర్జీ ఇండియా కూటమిలో ఉండలేరు. కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవలేరు. అందుకోసమే ప్రధాని మోదీతో మమతా బెనర్జీ సమావేశం అవుతున్నారని దిలీప్ ఘోష్ ధ్వజమెత్తారు. గతంలో పశ్చిమ బెంగాల్‌కు ప్రధాని మోదీ వచ్చిన సమయంలో లెక్క చేయలేదని వివరించారు. ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్‌లో రెండు రోజులు పర్యటిస్తారు. రూ.15 వేల కోట్ల మేర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

## ప్లేస్టోర్ నుంచి భారత్ ట్రెండింగ్ యాప్‌ల తొలగింపు

న్యూఢిల్లీ,మార్చి2 (ప్రజా మంటలు)




దేశంలోని పది పాపులర్ యాప్‌లకు గూగుల్ గట్టి షాక్ ఇచ్చింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఆ యాప్‌లను తొలిగించింది. ఈ యాప్‌లు గూగుల్ ప్లేస్టోర్ బిల్లింగ్ విధానాన్ని అనుసరించడం లేదని వెల్లడించింది. దేశంలో రెండు లక్షలకు మందికి పైగా యాప్ డెవలపర్‌లు ప్లేస్టోర్ బిల్లింగ్ విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపింది. అయితే ఈ పది యాప్‌లు తమ సర్వీసుల కోసం గూగుల్ ప్లే స్టోర్‌కు ఇంకా నగదు చెల్లించలేదని గూగుల్ తన బ్లాగ్‌లో రాసుకొచ్చింది.గూగుల్ తీసుకున్న నిర్ణయంపై ఇన్ఫోఎడ్జ్ వ్యవస్థాపకుడు సంజీవ్ బిఖ్ చందానీ మాట్లాడుతూ.. భారత్ ప్రత్యేకమైన ప్లేస్టోర్‌నుఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్ మార్కెట్ పై ఆధిపత్యం చెలాయిస్తున్న గూగుల్ ప్లే స్టోర్‌కు పోటీగా డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా మొబైల్ అప్లికేషన్ స్టోర్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ చర్య తర్వాత కుకు ఎఫ్ఎం సీఈవో లాల్ చంద్ బిసు గూగుల్‌ని విమర్శిస్తూ ఎక్స్‌లో ఇలా రాసుకొచ్చారు. "గూగుల్ వ్యాపారం విషయంలో పరమ చెత్త కంపెనీ. వారు భారతీయ స్టార్టప్ సిస్టమ్‌ను కంట్రోల్ చేస్తున్నారు. 2019లో25 రోజుల పాటు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మమ్మల్ని ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగించింది. ప్లేస్టోర్‌లో యాప్ లేకుండా మా టీమ్ ప్రతిరోజూ ఆఫీసులో పని చేసేటప్పుడు ఆ వాతావరణం ఎలా ఉంటుందో ఊహించండి." అని చెప్పుకొచ్చారు. షాదీ.కామ్ ఫౌండర్ అనుపమ్ మిట్టల్ కూడా ఎక్స్‌లో స్పందిస్తూ ఇలా రాసుకొచ్చారు.. "ఈ రోజు భారతీయ ఇంటర్నెట్ చరిత్రలో చీకటి రోజు. గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి అనేక పెద్ద యాప్‌లను తొలగించింది." అని అన్నారు.ప్లే స్టోర్ నుంచి యాప్‌లను గూగుల్ ఎందుకు తొలగిస్తారు.. ఇన్-యాప్ చెల్లింపులపై గూగుల్ 11-26 శాతం సర్వీస్ ఫీజు వసూల్ చేస్తుంది. దీనిపై దేశ స్టార్టప్ కంపెనీల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇన్-యాప్ చెల్లింపులపై 11-26 శాతం వసూలు చేసే వ్యవస్థను తొలగిం చాలని మన దేశానికి సంబంధిత అధికారులు కొందరు గతంలో గూగుల్‌ను కోరారు. ఈ వ్యవహారంపై గూగుల్ కోర్టును ఆశ్రయించింది. కానీ ఈ ఘటన కారణంగా ఆ యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్ నుంచి తొలగించలేదు. దేశీయ యాప్ డెవలప్పర్లు గూగుల్ ప్లే స్టోర్ బిల్లింగ్ విధానాన్ని సవాలు చేస్తూ గతంలో మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే 2024 ఫిబ్రవరి 9నన జరిగిన విచారణలో ఈ యాప్‌లను ప్లే స్టోర్‌లో సేవ్ చేయడానికి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 19కి వాయిదా వేసింది. ఈ కోర్టు తీర్పుల తర్వాత గూగుల్ ఫీజు వసూలు చేయడానికి లేదా యాప్స్‌ను తొలగించడానికి అనుమతి పొందింది.

## రష్యా ఊహకు అందనంతగా ప్రతిఘటన !

### ఉక్రెయిన్‌ను దారికి తెచ్చకోవడంలో విఫలం - రెండేళ్లుదాటినా ముగింపు దశకు చేరని యుద్ధం

మాస్కో, మార్చి 2 (ప్రజా మంటలు) రెండేళ్లయినా రష్యా అడపాదడపా తన దాడులను ఇంకా కొనసాగిస్ఊతనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికి ప్రజలను స్వేచ్ఛగా బతికించడంలో రష్యా ముందుకు రావడం లేదు. అందుకే ఉక్రెయిన్ కూడా గట్టిగానే జవాబిస్తూ వస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి ఇంత భయంకరంగా ఉంటుందని బహుషా రష్యా కూడా ఊహించి ఉండదు. ఒకటి రెండురోజుల్లో సునాయాసంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవచ్చన్న పుతిన్ అంచనాలు తలకిందుల య్యాయి. రెండేళ్లు దాటినా ఉక్రెయిన్‌ను దారికి తెచ్చుకోలేక పోయింది. రష్యా దాడులకు ధీటుగా ఏడాదిగా ఉక్రెయిన్ ఎదురుదాడి చేస్తూనే ఉంది. తన దేశ అస్థిత్వాన్ని కాపాడుకుంటూనే రష్యాను గట్టిగా ఢీకొంటోంది. మరోవైపు అమెరికా తదితర దేశాలు కూడా మద్దతును పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో నష్టపోతున్న దేశాలు కూడా మెల్లగా గొంతువిప్పి రష్యా తీరును ఎండగడుతున్నాయి. రష్యాలో కూడా ఈ యుద్ధం పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. మరో వైపు రష్యా సైనికులు వేలల్లో మరణిస్తున్నారు. ఈ క్రమంలో మెల్లగా ప్రపంచ దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అలాగే సైనిక సాయం అందించేందుకు ముందుకు వ స్తున్నాయి. పరిస్థితులు చేజారుతాయన్న భయం తో ఆయా దేశాలు కొంత వెనకడుగు వేస్తు న్నాయి. లేకపోతే ఈ పాటికి ఉక్రెయిన్‌కు మద్ద తుగా అనేక దేశాలు యుద్ధరంగంలోకి దిగేవే. అలాగే ఆర్థిక ఆంక్షల కారణంగా రష్యా ఆర్థిక వ్యవస్థ కూడా కుదేలవుతోంది. అణుబాంబు బూచి చూపుతున్న పుతిన్ ..ప్రపంచంలో తన ప్రతిభను పూర్తిగా కోల్పోయారు. ఆయా దేశాలు ఇప్పుడు పుతిన్‌ను చూసి ఏవగించుకుంటు న్నాయి. పుతిన్ కూడా బహుశా యుద్ధం ఇంత



దారుణంగా ఉంటుందని ఊహించి ఉండరు.ఒకటి రెండురోజుల్లో ఉక్రెయిన్ దారికి వస్తుందని కదనరంగంలోకి దిగి ఉంటారు. కాకపోతే అంత ఈజీ కాదని ఇప్పుడు తెలిసి ఉంటుంది. మరోవైపు తమ లక్ష్యం పూర్తయ్యే దాకా సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా ప్రకటించింది. అడపాదడపా దాడులతో భయ పెడుతూనే ఉంది. అయితే పరిస్థితులు ఎలా ఉన్నా ఉక్రియిన్ మాత్రం బాగా దెబ్బతింది. దీన్ని పునర్నించుకోవడం ఇప్పట్లో సాధ్యం అయ్యే పనికాదు. తమను ఒంటరి చేయొద్దని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రపంచ దేశాలను ఇప్పటికే వేడుకున్నారు. ఉక్రెయిన్‌కు ఇయు సాయం కావాలని కోరారు. అణు యుద్ధం వచ్చే ప్రమాదముందని, దీనిని ఎదుర్కొనేందుకు అణు దళాలు అప్రమత్తంగా ఉండాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు. మూడో ప్రపంచ యుద్ధం తప్పదని అంతా భావించారు. కానీ అది రాష్యాకు కూడా ప్రమాదమని రష్యాన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇకపోతే పుతిన్ మరింత పట్టుదలగా ఉక్రెయిన్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారు. పౌరులు చనిపోతున్నా పెద్దగా పట్టించుకోవడం లేదు. అందుకే ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకునే క్రమంలో వరుస రాకెట్ దాడులు, పేలుళ్లతో ఉక్రెయిన్ రగులుతోంది. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న ప్రమాదాలను తిప్పికొట్టే క్రమంలో తనను తాను రక్షించుకునేందుకు అవసరమైన ప్రధాన లక్ష్యాన్ని చేరుకునే వరకూ ఉక్రెయిన్‌లో చేపట్టిన ప్రత్యేక సైనిక ఆపరేషన్ కొనసాగుతుందని రష్యా రక్షణ శాఖ మంత్రి తెలిపారు. పశ్చిమ దేశాల నుంచి పొంచివున్న సైనిక పరమైన ముప్పు నుంచి రక్షించు కోవడమే రష్యా ముందున్న ప్రధానలక్ష్యం. మా దేశంపై పోరాడేందుకు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్ ప్రజానీకాన్ని పావుగా వాడుకోవాలని చూస్తున్నాయి. ఈ దుర్మార్గాన్ని సహించం. ఈ ముప్పును తిప్పికొట్టేదాకా ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. అయితే ఏడాదిగా ఇప్పటికే ఇరు దేశాలు ఎంతో నష్టపోయాయి. ఉక్రెయిన్‌లో తక్షణమే యుద్ధాన్ని నిలిపేయాల్సిన అవసరం ఉంది. ఇరుదేశాల నాయకులు శాంతిమార్గం పట్టాలి. పుతిన్‌ను ప్రపంచం ఏకాకి చేయాలని బైడెన్ పిలుపు ఇచ్చారు. అప్పటి వరకు ఉక్రెయిన్ బిక్కుబిక్కుమంటూనే పోరాడుతోంది. ఇది ఎంతకాలం అన్నది చూడాలి. రష్యా కూడా ఇది ఎంత తొందరగా యుద్ధాన్ని ముగిస్తే అంతమంచిదే.


## అమ్మ ఫోన్ కాల్‌తో ప్రాణాలు దక్కాయి

### రామేశ్వర్ కేఫ్ ఘటనపై టెక్కీ వివరణ

బెంగళూరు,మార్చి2 (ప్రజా మంటలు) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు ఘటన నుంచి ఓ టెక్కీ అనూహ్యంగా బయటపడ్డాడు. ఈ విషయాన్ని అతనే స్వయంగా చెప్పాడు. అమ్మచేసిన ఒక ఫోన్ కాల్ తనను కాపాడిందని కుమార్ అలంకృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తెలిపాడు. ఆ ఫోన్ కాల్ తనకు తల్లి నుంచి వచ్చిందని.. పేలుడు సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే తాను ఆ కాల్‌ను స్వీకరించడానికి బయటకు వచ్చానని అతను పేర్కొన్నాడు. ఈ పరిణామంతో తల్లి ఒక దేవత అనే విషయం నిరూపితమైందని ఆ టెక్కీ ఒక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఈ ఘటనపై శనివారం అలంకృత్ మాట్లాడుతూ.. 'మా ఆఫీస్ నుంచి రామేశ్వరం కేఫ్ చాలా దగ్గరలోనే ఉంటుంది. నేను అక్కడ భోజనం చేయడానికి వెళ్లాను. ఇడ్లీ / దోస ఆర్డర్ చేశాను. నా ఆర్డర్ రాగానే.. కూర్చోవడానికి ఒక టేబుల్ వద్దకు వెళ్తుండగా.. నాకు అమ్మ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో.. అమ్మతో మాట్లాడేందుకు నేను కేఫ్ నుంచి బయటకొచ్చాను. ఇంతలోనే రెస్టారెంట్ నుంచి పేలుడు శబ్దం వినిపించింది. ఈ ఘటన జరిగినప్పుడు నేను ఆ కేఫ్ నుంచి 10-15 మీటర్ల దూరంలో ఉన్నాను' అని చెప్పుకొచ్చాడు. తొలుత తాను గ్యాస్ సిలిండర్ పేలిందేమోనని భావించానని అన్నాడు. అనంతరం బాంబు పేలుడు అని తెలిసి షాక్‌కు గురయ్యానని, తల్లి నుంచి ఫోన్ కాల్ రావడం వల్లే తాను ఆ సంఘటన నుంచి తప్పించుకోగలిగానని పేర్కొన్నాడు. ఇదిలావుండగా.. శుక్రవారం ఈ పేలుడు సంభవించడానికి కొన్ని నిమిషాల ముందు రామేశ్వరం కేఫ్ ప్రాంగణంలో ఒక వ్యక్తి బ్యాగ్‌తో వెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు ఈ బ్యాగ్‌ను కేఫ్‌లో ఉంచి, టైమర్ ఆన్ చేసి, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనుమానితుడితో పాటు కనిపించిన మరో వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన నిందితుడు మాత్రం.. తన ముఖానికి ముసుగు, గ్లాసెస్.. తలకు క్యాప్ పెట్టుకొని కెమెరాలకు చిక్కాడు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు.. ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వినయం హనుమ ఆభరణం !

తిరుమల,మార్చి2(ప్రజా మంటలు) వినయంలో హనుమంతుడిని మించిన వారు లేరు. అందుకే ఆయన రాముడికి ప్రియభక్తుడయ్యాడు. అందుకే హనుమ పాదాలు పట్టుకుంటే బుద్ధి, వినయం లభిస్తాయంటారు. వినయం వల్ల విజయాలు దక్కుతాయి. వైఫల్యాలూ వనరుల్లాంటివి. వాటిని సానుకూల దృక్పథంతో జీవన పురోభివృద్ధికి వినియోగించాలి. సుందరకాండలో సీతమ్మ హనుమని పిలిచి..'అంతమంది వానరులొచ్చి అటుపక్కన సముద్రపు ఒడ్డున ఉండిపోయారు కదా, నువ్వొకడివే కదా ఇక్కడికి వచ్చావు, రేపు రామ, రావణ యుద్ధం జరిగితే ఎంతమంది వానరులు వస్తారు' అని సందేహం వ్యక్తం చేసారు. దానికి హనుమ అంటాడు 'అమ్మా! నీకు తెలుసుకదా, రాణివాసంలోని మహారాణి దగ్గరకు ఎవర్నయినా పంపాల్సి వచ్చినప్పుడు ప్రభువులు తమ దగ్గరున్న సేవకుల్లో అందరికన్నా పనికిమాలిన వాడెవడో వాడిని పంపిస్తారు. అమ్మా, సుగ్రీవుడు నన్ను పంపించాడంటే నాతో సమానులు, నాకన్నా అధికులున్నారు కానీ, నాకన్నా తక్కువ వాళ్ళు అక్కడ లేరమ్మా అన్నాడు. అదీ వినయం. సమస్యలు ఉత్పన్నం కావడానికి దారితీసిన అంశాలే పరిష్కార మార్గాలకూ కొత్తదారులు చూపుతాయి. అవరోధాలు, అపజయాలు, కష్టాలు మనసుపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా మనిషి ఆరోగ్యాన్ని పాడుచెయ్యజూస్తాయి. ఒక్కోసారి అదీ మంచికేనని ఆలోచించే స్థాయికి మనిషి ఎదగాలి. శరీరం వ్యాధిగ్రస్తం అయినప్పుడు తెల్ల రక్తకణాలు పుట్టుకొచ్చి శత్రుకారకాలతో పోరాడతాయి. అదే రీతిన మనసు బాగా లేనప్పుడు 'తెలివి' రంగంలోకి దూకి మనిషిని అప్రమత్తం చేస్తుంది. ఇదంతా సహజాతి సహజంగా జరిగే ప్రాకృతిక ప్రామాణిక చర్య. ఇవన్నీ తెలియాలంటే మనిషి మనసు స్థిమితంగా ఉంచుకుని, సూక్ష్మస్థాయిలో జరుగుతున్నదాన్ని గమనించడం అలవరచుకోవాలి. ఆధ్యాత్మిక సత్యాలు, వైజ్ఞానిక వాస్తవాలు కేవలం గమనింపు ద్వారానే బయటపడతాయి. హనుమంతుడిలాగా వినయంగా ఆలోచిస్తే..అన్నీ చక్కబడతాయిన గుర్తించాలి.



## తిరుమలలో పల్స్ పోలియో

### పలు ప్రాంతాల్లో చుక్కల మందు పంపిణీ

తిరుమల,మార్చి 2 (ప్రజా మంటలు)




దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తిరుమలలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఈరోజు ఉదయం 6 గంటలకు తిరుమల ఆలయం ముందు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అశ్విని ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, జియన్ సి టోల్ గేట్, సిఆర్ ఓ, పిఎసి 1, 2, కొత్త బస్టాండ్, హెల్త్ ఆఫీస్, విక్యూసి 1, 2, ఏటిసి, ఎంబిసి-34, వరాహస్వామి విశ్రాంతి గఅహం 1, రాంభగీచా రెస్ట్ హౌస్ 1, కేకేసి, మేదరమిట్ట, పాపవినాశనం, సుపాదం, బాలాజీ నగర్ వినాయక ఆలయం, బాలాజీ నగర్ బాల బడి, ఎస్వి హై స్కూల్, తిరుమల ఆలయం లోపల, వెలుపల, ఉద్యోగుల డిస్పెన్సరీలతో సహా మొత్తం 25 కేంద్రాలలో పోలియో చుక్కలు వేస్తారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం 10.30 గంటలకు ఎస్వీ హైస్కూల్ నుంచి బాలాజీ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి యాత్రికులు స్థానికుల కోసం జీపులో ప్రకటనలు చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## మగ్గం పని నేర్చుకున్న మహిళలకు స్టైఫండ్ పంపిణీ

భీమదేవరపల్లి మార్చి 02 (ప్రజామంటలు):



మండలంలోని ముల్కనూరు గ్రామంలో నాబార్డ్ సహకారంతో స్పందన సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం వర్క్ నేర్చుకున్న మహిళలకు స్టైఫండ్ చెక్కులను స్థానిక ఎస్బిఐ మేనేజర్ నాగరాజు, స్పందన సేవ సొసైటీ సీఈఓ శోభారాణి చేతుల మీదుగా మహిళలకు 750 రూ.ల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ.%ా% ట్రైనింగ్ అనంతరం లోన్ అవసరమైన వారు యూనిట్లు కూడా ప్రారంభించుకోవడానికి ఎస్బిఐ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ వాణి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## 'వృత్తి' ర్యాపిడో, ఓలా బైక్ రైడర్ 'ప్రవృత్తి' చైన్ స్నాచింగ్

### చైన్ స్నాచింగ్ కేసులో 'బూక్య కిరణ్' అరెస్టు

సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):



వృద్ధురాలి మెడలోని గోల్డ్ చైన్ ను తెంపుకుని పరారైన స్నాచర్‌ను అరెస్ట్ చేసిన చిలకలగూడ పోలీసులు నిందితుడిని శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈస్ట్ జోన్ టాస్కోర్స్ డీసీపీ గిరిధర్, చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... పద్మారావునగర్ స్కందగిరి ఆలయ సమీపంలోని ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్న తుల్జాబాయి (80) గత నెల 28 రోజు మధ్యాహ్నం ఇంట్లో టీవీ చూస్తోంది. తలకు హెల్మెట్ పెట్టుకొని ప్రహరీగోడ దూకి ఇంట్లోకి ప్రవేశించి తుల్జాబాయి మెడలోని బంగారు చైన్ ను తెంపుకొని పరారీ అయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుమేరకు చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. మహబూబ్ నగర్ జిల్లా బయ్యారం జగ్గుతండాకు చెందిన బూక్య కిరణ్ కుమార్ అలియాస్ చిట్టీ (28) కొంతకాలం క్రితం మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం దమ్మాయిగూడ లో నివాసం ఉంటూ, ర్యాపిడో, ఓలా సంస్థలో టూవీలర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. జల్సాలు, దుబారా ఖర్చులకు అలవాటు పడిన కిరన్ కుమార్ సులభంగా డబ్బులు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్ ను ఎంచుకొని రెక్కీ నిర్వహించేవాడు. పద్మారావునగర్ లో వృద్దురాలు ఒంటరిగా ఉంటుందని గ్రహించిన కిరన్ చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వందకు పైగా సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు చివరికి నిందితుడి బైక్ నెంబర్ ను గుర్తించి, చిలకలగూడ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు. విచారణలో నేరం ఒప్పుకున్న నిందితుడి దగ్గర నుంచి 9.1 గ్రాముల గోల్డ్ చైన్ , బైక్ ను స్వాధీనం చేసుకుని , అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు. స్నాచింగ్ కేసును చేధించిన చిలకలగూడ , ఈస్ట్ జోన్ టాస్కోర్స్ పోలీసులు, క్రైమ్ సిబ్బందిని పోలీస్ ఉన్నతాధికారులు అభినందించి, రివార్డులు అందచేశారు.ఎస్.హెచ్.వో అనుదీప్, డీఐ రమేశ్ గౌడ్, ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



భీమదేవరపల్లి మార్చి 02 (ప్రజామంటలు):

భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో 25 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య మిత్రులందరు కలిసి గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. వివరాల్లోకెళితే మండలంలోని మల్లారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అంతకుముందు నాటి గురువులు దేవయ్య, యాదగిరి, చీకట్ల తిరుపతి, గ్రామ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి లు పూలమాల, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాటి గురువు దేవయ్య మాట్లాడుతూ, దేవుని పూజించాలని, తల్లిదండ్రులను ఆదరించాలని, గురువులను గౌరవించాలని అన్నారు. విద్యార్థులందరూ తమ భవిష్యత్ తరాలకు ఆదర్శ ప్రాయంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అందరూ ఆటపాటలతో, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపి గత స్మృతులను నెమరు వేసుకుంటూ బరువైన హృదయాలతో ఆత్మీయ వీడ్కోలు తెలుపుతూ వెనుతిరిగారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన పరీక్షల కన్వీనర్ బి. నారాయణ

జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు)



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ భాష ఇంగ్లీషు పరీక్ష జిల్లాలో 29 కేంద్రాలలో శనివారం ప్రశాంతంగా జరిగినది. ఎలాంటి సంఘటనలు గాని మాల్ ప్రాక్టీస్ కేసులు గాని నమోదు కాలేదు 97. 7% విద్యార్థులు హాజరయ్యారు, శనివారం తనిఖీ బృందాలు 18 సెంటర్లను పర్యవేక్షించారు. పరీక్షల కన్వీనర్ బి.నారాయణ ధర్మపురి వెలుగటూరు మరియు గొల్లపల్లి లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు టెలి మానస్ 14416 నెంబర్ కు ఫోన్ చేసి మానసిక వైద్యుల సలహాలు పొంది మీ యొక్క ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలని విద్యార్థులకు ఇంటర్ విద్యా అధికారి బి. నారాయణ సూచించారు. విద్యార్థులు ఉదయం 8:45 నిమిషాలకే పరీక్షా కేంద్రంలో వారికి కేటాయించిన సీట్లో కూర్చోవాలి. ఒకవేళ ఏదైనా అనివార్య కారణాల వలన ఆలస్యమైతే సరైన కారణం చెపితే ఉదయము 9 గంటల 05 నిమిషముల వరకు లోనికి అనుమతిస్తారు. తర్వాత అనుమతి ఉండదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గ్రహించి సకాలంలో పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు, దూర ప్రాంత విద్యార్థులు వారి ప్రయాణాన్ని తొందరగా ప్రారంభించాలన్నారు. మొబైల్ ఫోన్ గాని, క్యాలిక్యులేటర్ గాని, బ్లూటూత్ పరికరాలు గాని తీసుకొని రాకూడదని తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మెట్ పల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ తిరుమల దేవి

కోరుట్ల మార్చ్ 02 (ప్రజామంటలు):



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మెట్ పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తిరుమల దేవి అన్నారు. శనివారం పట్టణంలోని రహమత్ పుర-1 అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సిడిపిఓ మాట్లాడారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే అన్ని రంగాల్లో రాణించగలుగుతారని అన్నారు. ఆరోగ్యంగా ఎదగాలంటే అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మహిళల కు బాలికల కు ప్రభుత్వం ఇస్తున్న భద్రత పై కూడా అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకొని తమను తాము రక్షించుకోవాలని ఆమె కోరారు. ఈ సమాజంలో మహిళల పాత్రే కీలకమని అందుకే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు హేమలత, షైనీలు అంగన్వాడి టీచర్లు కల్వకోట ప్రేమలత, చింతా అరుణ మరియు మహిళలు పాల్గొన్నారు.



గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వర్గీయ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు నిర్వహించారు. పాల్గొన్న ఎంపీడీవో రాంరెడ్డి, సూపరింటెంట్ రవీందర్ రావు, ఎంపిఓ సురేష్ రెడ్డి, ఏపీవో వేణు, చంద్రశేఖర్, గౌతమి, అనిల్ కార్యదర్శులు మధు, కార్యాలయం సిబ్బంది.

## ఇందుర్తి లో సోమవారం శ్రీ యాలాల మల్లికార్జునస్వామి జాతర అన్ని ఏర్పాట్లు పూర్తి

చిగురుమామిడి మార్చి 02 (ప్రజామంటలు):



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కోరమీసాల స్వామి శ్రీ యాలాల మల్లికార్జున స్వామి జాతర సోమవారం నిర్వహిస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ యాదవ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి బండ్లు తిరుగుట, రాత్రి దేవుని సుంకు పట్టుట సోమవారం పెద్దపట్నం జాతర శ్రీమల్లికార్జున స్వామీ మేడలమ్మ, గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం జరుగును. అగ్నిగుండాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చుట్టుపక్కల గ్రామాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకోవాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా టెంట్లు చలువ పందిళ్ళు, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు.



## జిల్లా బిజెపి ప్రెసిడెంట్, శ్యామ్ సుందర్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):

మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు బూర్గుల శ్యామ్ సుందర్ గౌడ్ జన్మదినము పురస్కరించుకుని , బిజెపి యువమోర్చ నాయకులు మర్రి పురురవ రెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి అమీర్ పేట్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఆయనకు పుష్పగుచ్ఛమును ఇచ్చి శాలువతో సత్కరించి, మిఠాయిలను తినిపించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసారు. మర్రి పురురవ రెడ్డి పాటు రాష్ట్ర బిజెపి నాయకులు మేకల సారంగపాణి, అమీర్ పేట్ కార్పొరేటర్ కేతినేని సరళ, నాయకులు దయానంద్, శ్రీశైలం గౌడ్, సురేందర్ రెడ్డి, వికాస్, నాగరాజు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.

## ముప్పు రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి మార్చ్ 02 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన ముప్పు రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం అందజేసిన తంగళ్ళపల్లి రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవాపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర భీమ్ రాజ్ చల్ల బుచ్చి రెడ్డి బండారి చందర్ ముప్పు సంపత్,ఈర రాణా ప్రతాప్, మేకల ఖుషి, పోలు కుమార్ పీకే, గన్నోజు రాజు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ ను స్వాగతించిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):

రెవెన్యూ డివిజనల్ అధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.మధుసూదన్ ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. తదుపరి బదిలీ పై వెళుతున్న జగిత్యాల పూర్వపు ఆర్డీఓ నరసింహా మూర్తి కి వీడుకోలు తెలుపుతూ సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం.డి. వకీల్, డిఎఓ తఫజుల్ హుస్సేన్, టిఎన్జీఓ నాయకులు టి. రాజేందర్ రావు, జె. రాజేందర్ రావు, శృతి చరణ్, రాజేశం, మధుకర్, అర్చన పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌కు, బిజెపిలకు చెక్

### పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా ప్రచారం


హైదరాబాద్,మార్చి2 (ప్రజామంటలు):

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలే అవుతోంది. విపక్ష పార్టీల సవాళ్లను స్వీకరిస్తూనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాల్లో సిఎం రేవంత్ రెడ్డి బృందం నిరంతరంగా కృషి చేస్తోంది. ఆడంబరాలకు పోకుండా, అనవసర ఖర్చులు చేయకుండా ఉన్నంతలో సమస్యలను పరిష్కరించడం ఎలా అన్నదిశగా పయనిస్తోంది. చేపడుతున్న కార్యక్రమాలకు మంచి స్పందన వస్తుండడంతో ఇకనేరుగా ప్రజల్లోకి వెళ్లాలని పిపిసి అధ్యక్షుడు రేవంత్ యోచిస్తున్నారు. ఈ క్రమంలో గడపగడపకూ బిఆర్ఎస్ ప్రభుత్వ అక్రమాలను చేరవేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నేరుగా ప్రజల్లోకి వెళ్లడం ఉత్తమమని భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా ప్రాజెక్టుల అక్రమాలు, గత పాలకుల అవినీతి తదితర అంశాలను జోరుగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు చర్చిస్తున్నారు. అలాగే పదేళ్ల బిజెపి పాలనలో జరిగిన నష్టాలను కూడా లెక్కించే పనిలో ఉన్నారు. దీంతోపాటే కాంగ్రెస్ నేతలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే యత్నం కూడా చేయాలన్న సంకల్పంతో ఉన్నారు. ఈ క్రమంలోఅధికార బిర్ఎస్, బీజేపీలకు ధీటుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు కాంగ్రెస్ నేత పావులు కదుపుతున్నారు. అధికారంలోకి రావడానికి పార్టీకి కలిసొచ్చిన అంశాలను ముందుకు తీసుకుని వెళ్లడం ముఖ్యమని భావిస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ప్రత్యామ్నాయంగా అవతరించేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. ఈ పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో క్యాడర్ ఉన్న కాంగ్రెస్‌లో కదలికను తీసుకువచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో కదలిక తీసుకుని రావాలని సిఎం అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచే ఈ ప్రయత్నం ఉంటుందనీ చెబుతున్నారు. 6న బహిరంగ సభ నిర్వాహించే అవకాశాలు ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో బిఆర్ఎస్‌కు ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలచుకోవడమే ఉత్తమమని పలువురు నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టే యోచనలో సిఎం రేవంత్ ఉండగా... ముఖ్యనేతల భాగస్వామ్యం ఉండాలంటూ తెరపైకి డిమాండ్లు వస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలో అంతా ఉమ్మడి పోరాటమనే భావన రావాలనిచూస్తున్నారు. టీపీసీసీలో ఏకాభిప్రాయం రాకుంటే కెసిఆర్‌ను ఎదుర్కోవడం కష్టమని, దీనిని అలుసుగా తీసుకుని బిఆర్ఎస్ విమర్శలు గుప్పించ గలదని బావిస్తున్నారు. జోరుగా ప్రచార కార్యక్రమాలు చేపడితేనే కార్యకర్తల్లో ఉత్సాహం, పార్టీలో కదలికా వస్తుందని నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ నేతలంతా కలిసి కట్టుగా ఉన్నారన్న సంకేతం జనంలోకి పంపేందుకు ముఖ్యనేతలు అందరూ ఎవరికి ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారు పాదయాత్ర చేపట్టాలన్న వాదనను కొందరు నేతలు తెస్తున్నారు.

## మాస్ కాపీయింగ్‌కు సహకారం

### ఇద్దరు లెక్చరర్లతో పాటు ఎగ్జామ్ సెంటర్ అధికారుల సస్పెన్షన్

కామారెడ్డి, (ప్రజామంటలు):



కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎగ్జామ్స్ సందర్భంగా మాస్ కాపీయింగ్‌కు సహకరించారని ఇద్దరు లెక్చరర్లతో పాటు, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ లను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల సందర్భంగా సెంటర్ బయట బ్యాగుతో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించాడు. వారిని చూసిన వెంటనే బ్యాగ్ వదిలి పారిపోబోగా పట్టుకున్నారు. అతడిని పట్టుకుని ఎంక్వైరీ చేయగా తన పేరు ఎండీ ఇష్రత్‌అని కాలేజీలో హిందీ లెక్చరర్‌నని చెప్పాడు. బ్యాగులో చెక్‌చేయగా హిందీ ఎగ్జామ్‌కు సంబంధించిన చిట్టీలు కనిపించాయి. చిట్టీలను సెంటర్‌లో ఉన్న లెక్చరర్‌రంజిత్‌కు ఇచ్చేందుకు వచ్చానని చెప్పాడు. దీంతో లెక్చరర్లు ఇశ్రత్, రంజిత్‌పై మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశారు. దీంతో స్పందించిన ఇంటర్?బోర్డు లెక్చరర్లు ఇశ్రత్, బి.రంజిత్?తో పాటు ఎగ్జామినేషన్?సెంటర్‌చీఫ్‌సూపరింటెండెంట్÷-ప్రతాప్‌లింగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజాగౌడ్‌లను సస్పెండ్ చేశారు. సెంటర్‌లో కాపీయింగ్ జరగలేదని ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో మరో నలుగురు ఇంటర్ విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం ఫస్టియర్ స్టూడెంట్లకు ఇంగ్లిష్ ఎగ్జామ్ జరిగగా..కరీంనగర్ లో ముగ్గురు, నిజామాబాద్ లో ఒక స్టూడెంట్ డిబార్ అయ్యారు. వారిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు. స్టేట్ ఆబ్జర్వర్లు ఆదిలాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, మేడ్చల్ జిల్లాల్లోని పలు సెంటర్లను తనిఖీ చేశారు. ఇంగ్లిష్ ఎగ్జామ్ కు 5,00,936 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 4,80,542 మంది హాజరయ్యారు. మరో 20,394 మంది గైర్హాజరయ్యారు.

### మల్లారెడ్డికి అధికారుల షాక్

## అక్రమంగా వేసిన రోడ్డు తొలగింపు

హైదరాబాద్,మార్చి 2 (ప్రజామంటలు):

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డికి షాక్ తగిలింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును అధికారులు తొలగించారు. 2,500 గజాల భూమిని ఆక్రమించి ఈ రోడ్డును నిర్మించారు. తన కాలేజీ కోసం మల్లారెడ్డి ఈ రోడ్డును నిర్మించుకున్నారు. అయితే, ఈ వ్యవహారంపై గతంలో ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి, రేవంత్ సీఎం అయిన తర్వాత ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును ఈరోజు అధికారులు తొలగించారు.

## వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేడుకలు

### అధికారుల సమీక్షించిన అదనపు కలెక్టర్

హనుమకొండ,మార్చి2 (ప్రజామంటలు): హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భం గా దేవాదాయ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు , సాంస్కృతిక శాఖ, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, కుడా, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని లక్షలాది మంది భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా ఆలయంలో ఏర్పాట్లను చేయాలన్నారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పటిష్టమైన భారీకేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిలో ట్రాఫిక్ ను మళ్ళించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా క్యూలైన్లు, లడ్డు ప్రసాదం, తాగునీరు, పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులనే ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అధికారులు పకడ్బందీ ప్రణాళికతో భక్తి భావంతో విధులు నిర్వర్తించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, డిఆర్ఓ వై.వి గణేశ్, వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు అభిలాష్, విష్ణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిమిషం.. సడలింపు

### ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతి

### ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్,మార్చి 2 (ప్రజామంటలు):

ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతి లేదని తెలిపింది. దీంతో ఇప్పటి విద్యార్థులు చాలాఇబ్బందులు పడుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు కూడా రాయకుండానే వెనుదిరిగారు. ఆదిలాబాద్ లో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్పందించిన ప్రభుత్వం నిమిషం ఆలస్యాన్ని ఎత్తివేసింది. అంతేకాదు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా..అనుమతించాలని ఇంటర్ బోర్డు జిల్లా అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించింది. దీంతో ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించాలని ఇంటర్ విద్యాబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## మహిళా కాంగ్రెస్ జగిత్యాల టౌన్ అధ్యక్షురాలుగా అనిత

### నియామక పత్రం అందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):** మహిళా కాంగ్రెస్ జగిత్యాల పట్టణ అధ్యక్షురాలుగా మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత నియమితులయ్యారు. ఈమేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల ఇందిరా భవన్ లో శనివారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి సమక్షంలో అనితకు నియామక పత్రం అందజేశారు. మహిళా కాంగ్రెస్ పటిష్ఠతకు కృషి చేయాలని, పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నూతన అధ్యక్షురాలికి సూచించారు. అనిత నియామకం పట్ల మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, దయ్యాల శంకర్,రేపల్లె హరికృష్ణ, అల్లాల సరితా రమేష్ రావు, తాడేపు రాధ రమణ, బింగి సుమ రవి,ఎడ్మల అనిత సత్తిరెడ్డి,పుప్పాల అశోక్, చిట్ల లత అంజన్న, దయ్యాల మమత తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించిన 'భీమారం బుల్లోడు'



**భీమారం మార్చ్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా భీమవరం మండల కేంద్రానికి చెందిన బసవరాజుల రాజేష్ కు టి.జి.టి., పి.జి.టి., డి.ఎల్. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించడం పట్ల భీమరం గ్రామస్తులు యువకులు హర్షం వ్యక్తం చేస్తూ అర్హత సాధించిన రాజేష్ కు మరియు అతని భార్యకు (ఎక్సైజ్ కానిస్టేబుల్) సన్మానం చేశారు. యువకులు అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని మునుమందు కూడా ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్నో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం గణేశుపల్లి లో కుల సంఘం చిట్టి విషయంలో రెండు వర్గాల మధ్య గొడవలు కాగా కత్తులు, కర్రలతో దాడులు చెసుకొన్నారు. 10 మందికి గాయాలవగా ఒకరి పరిస్థితి విషమం



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల జిల్లా పొలాస శ్రీ పౌలస్తీశ్వర స్వామి ఆలయం నూతన ఉత్సవ కమిటీ సభ్యులు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు




**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. స్కూల్ లోని నర్సరీ, ఎల్.కే.జీ , యూకేజీ పిల్లల తాతలు, నాయనమ్మలు, అమ్మమ్మలను ఆహ్వానించి, స్కూల్ లో వారికి ఆటలు, డ్యాన్సుల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న అందరికి మెమెంటోలను అందచేశారు. ఈసందర్భగా కరస్పాండెంట్ డాక్టర్.మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ....నేటి ఆధునిక ప్రపంచంలో పిల్లలకు వారి తాతలు, నానమ్మ, అమ్మమ్మల అనురాగం, ఆప్యాయత, విలువలను తెలియచేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వేడుకల్లో పెద్దలు వారి వయస్సును మరిచి, వారి మనవలు, మనమరాండ్లలతో కలసి డ్యాన్సులు చేసి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్ల బృందం, విద్యార్థులు, వారి పేరెంట్స్ , సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సాయంతో బాలికలకు సైకిళ్లు ప్రధానం

**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** సిటీలోని తిరుమలగిరి దొడ్డి ఆల్వాల్ లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంచి మార్కులతో చదువుతున్న తొమ్మిదో తరగతి బాలికలకు రూ 25,000 ల విలువైన సైకిళ్లను సికింద్రాబాద్ రోటరీ క్లబ్ నిర్వాహకులు అందచేశారు. శనివారం స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ బి. మల్లికార్జున దీక్షిత్ ప్రెసిడెంట్ కళ్యాణి సెక్రటరీ భరత్ రెడ్డి అమర్నాథ్ లు స్టూడెంట్స్ కు సైకిళ్ళను అందచేశారు. స్కూల్ హెడ్మిస్ట్రెస్ జి రమ టీచర్స్, హేమలత, భాస్కరెడ్డి లు పాల్గొన్నారు. సైకాలజిస్ట్, అసిస్టెంట్ గవర్నర్ బి మల్లికార్జున దీక్షిత్ మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని, మొబైల్ వాడకం తగ్గించి, పుస్తకాలు, దినపత్రికలు చదువుకోవాలని మంచి ఆహారం తీసుకుంటూ రోజు వ్యాయామం చెయ్యాలని హితవు పలికారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నార్త్ సభ్యులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




## బౌద్ధనగర్ లో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్




**సికింద్రాబాద్ మార్చి 02 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ బౌద్ధనగర్ డివిజన్ పార్శీగుట్ట మదర్ మేరి స్కూల్ లో విద్యార్థులకు శనివారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో పాటు చదువు ముఖ్యమని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఎగ్జిబిషన్ లో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమునాలు అందరిని ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్ హరి కిరణ్, టి.అర్.ఎస్.ఎం.ఎ ముషీరాబాద్ ప్రెసిడెంట్ రఘు, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేష్, జనరల్ సెక్రెటరీ డి.ఎం. శ్రీనివాస్, ట్రెజరర్ గౌస్ పాష, మధన్ మోహన్ సంజీవ్ ఉన్నారు.

## సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాము

### జువ్వాడి కృష్ణారావు



**ఇబ్రహీంపట్నం మార్చ్ 02 (ప్రజామంటలు):** నియోజకవర్గానికి పక్కనే ఆనుకుని ప్రవహిస్తున్న గోదావరి నది నీటిని నియోజకవర్గ పంట పొలాలకు అందిస్తాంఅని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి మూల రంపూర్ లోని సదర్ మట్ ను సందర్శించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... ఈ సదర్ మార్ట్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గంగనాల ప్రాజెక్టుకు సంబంధించి కెనాల్ లో పూడిక పేరుకుపోయినది అని అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత రైతులు జువ్వాడి కృష్ణారావును కలిసి తమ కున్న సాగు నీటి సమస్యలు తెలుపగా తాము త్వరలోనే ముఖ్యమంత్రి ని కలిసి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేందర్, రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ షాప్ దగ్ధం



**జగిత్యాల మార్చ్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో బైపాస్ రోడ్ లో జాబితాపూర్ గ్రామానికి చెందిన బండారి రామన్న ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రికల్ షాప్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు షాప్ కాలిపోగా శనివారం వారిని కలిసి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. వారి వెంట జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బోగ నరేష్ మరియు తదితరులు వున్నారు.



మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. బిజెపి. బిఆర్ఎస్ పార్టీల నుండి 200 మంది కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి

## జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు



**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్ రావు, భీమ్ రావు లు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ స్పీకర్ గా వ్యవహరించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ అమర్నాథ్, డి సీఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ లు జానీమియా, రామకృష్ణ, వేణు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివ గాన స్వరాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** స్థానిక బైపాస్ రోడ్డు లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో మహా శివరాత్రి పర్వ దినం పురస్కరించుకుని, ప్రముఖ గాయకులు నక్క రాజు 08-03-20 24 శుక్ర వారము ఉదయం 8:00 గంటల నుండి 09-03-2024 శనివారం ఉదయం 8బీ00 గంటల వరకు "మహా దృడ సంకల్ప శివ గాన స్వరాభిషేకం" కు సంబందించిన గోడ పోస్టర్ ను స్థానిక శిరిడీ సాయిబాబా మందిరంలో విడుదల చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు డా. సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మార కైలాసం, వి. పురుషోత్తం రావు,తవుటు రవి చంద్ర, కంచి కిషన్, మారుతీ రావు, గంగాధర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,డా. వేణు గోపాల్ రెడ్డి, జగన్, కొంగల రవీందర్, బొయిని పద్మాకర్, గుండేటి రాజు, సింగర్ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలు



**మహదేవపూర్ మార్చి 02 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్వర్గీయ శ్రీపాద రావు 87 వ జయంతి సందర్భంగా శ్రీపాద రావు టార్చ్ వద్ద పులా మాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు మాట్లాడుతూ... మంథని నియోజకవర్గం నుండి స్వర్గీయ శ్రీపాద రావు మూడుసార్లు శాసనసభ్యునిగా శాసనసభాపతిగా మంథని నియోజకవర్గ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని గ్రామాలకు కరెంటు ఇచ్చిన ప్రధాత ఆనాడు మహాదేవపూర్ కాటారం రింగ్ రోడ్డు ఏడు కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో పల్లె ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించిన మహనేత శ్రీపాద రావు అని కొనియాడారు. విద్యాపరంగా ఈ ప్రాంత యువత కోసం మహదేవపూర్ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం మంథనిలోని సంగీత కళాశాల ఆశ్రమ పాఠశాలలు తీసుకువచ్చిన ఘనత శ్రీపాద రావుది అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మంథని నియోజకవర్గం ప్రజల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ మండల యూత్ అధ్యక్షులు కటకం అశోక్ జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ బి రాణి బాయి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అస్రార్ ఖురేషి, యూత్ కాంగ్రెస్ నాయకులు భాస్కర వెంకటరమణ, సుంకరి సమ్మయ్య, కడార్ల నాగరాజు, గోల్కొండ ప్రణయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు, రామ్మోహన్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల ఉపస్థితి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు)** పట్టణంలో తెల్లవారుజామున పారిశుధ్య కార్మికుల హాజరు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... మున్సిపల్ కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటామని, పట్టణ ములో పారిశుధ్య పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా విధులు నిర్వహించాలని కార్మికులకు సూచించారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రాము, జవాన్లు మరియు కార్మికులు ఉన్నారు.

## రాపల్లి లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



**గొల్లపల్లి మార్చ్ 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం రాపల్లి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశంలో లింగ వివక్షత గురించి మహిళల హక్కులు చట్టాలు హెల్ప్ లైన్ నెంబర్స్ మహిళలకు అవగాహన కల్పించారు. అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమానికి ఎంపీటీసీ కూచాడి మంజుల, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రవిశ, మహిళలు అంగన్వాడీ టీచర్లు విజయ, ప్రణీత రాణి, వనిత ఆయాలు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రవీణ్ రెడ్డి?

**రేవంత్ ఇంట్లో స్క్రీనింగ్ కమిటీ సమావేశం**

**8 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం**

**కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థి ఎవరనేది చివరి నిమిషం వరకు వేచి చూడాల్సిందే**

**ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎనిమిది సీట్లపై ఏకాభిప్రాయం**



**భీమదేవరపల్లి మార్చి 02 (ప్రజామంటలు):** వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను ఇప్పటివరకు ఇంకా ప్రకటించలేదు. మహబూబ్ నగర్ స్థానానికి వంశీ చంద్ రెడ్డి పేరు మినహా మిగిలిన అభ్యర్థుల పేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిజామాబాద్ స్థానం వైపు మొగ్గు చూపడంతో కరీంనగర్ స్థానానికి ప్రవీణ్ రెడ్డి పేరు ముందంజలో ఉంది. కానీ కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థి కారు విషయం చివరి నిమిషం వరకు వేచి చూడాల్సిందే. గజంలో ప్రవీణ్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కు సీటు వదులుకోవడం, ఆ తర్వాత సహకరించడం, ప్రపంచ స్థాయిలో సహకార రంగంలో మంచి పేరు ఉండడం, వివాదాలకు దూరంగా ఉండడం, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కలిసి వచ్చే అంశాలు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు విస్మరించేవారు శిక్షార్హులే


**వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్: 14567 - జగిత్యాల ఆర్డీవో పి. మధుసూదన్..**



**జగిత్యాల మార్చి 02 (ప్రజామంటలు):** సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని, వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల ఆర్డీవో పి. మధుసూదన్ అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో గా పి. మధుసూదన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మధుసూదన్ కు పుష్పగుచ్ఛంలు అందించి, సన్మానించి స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ,సీనియర్ సిటీజేన్స్ 2024 డైరీ,ఆవిర్భావ ప్రత్యేక సావనీర్ అందజేశారు.అనంతరం ఆర్డీవో సీనియర్ సిటీజేన్స్ చట్టం పుస్తకాలను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధుల కు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ను సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులను, అభినందించారు. వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని, వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే వీలుందన్నారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ తహసీల్దార్ గా జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో పని చేసి ఆదర్శ తహసీల్దార్ గా పేరు గాంచి,వేములవాడలో సైతం ప్రజా ఆర్ డి.ఓ గా పనిచేసిన పులి మధుసూదన్ జగిత్యాల ఆర్డీవో గా రావడం తో జగిత్యాల డివిజన్ ప్రజలకు చాలా మేలు జరుగుతున్నదని కొనియాడారు.తమ ప్రతినిధులు అహర్నిశలు వయోధికులకు సేవలు అందిస్తున్నారని, గతంలో డివిజన్ లో పరిష్కారం అయిన కేసులను వివరించారు. తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకైక అసోసియేషన్ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి,, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. ఆశోక్ రావు, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్, వివిద మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.


## త్వరలోనే జై హనుమాన్

# ఫస్ట్‌లుక్




త్వరలోనే 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్ విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'హనుమాన్' మూవీ 150 థియేటర్‌లలో 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం 'హిస్టారికల్ 50 డేస్' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో ఓ సినిమాకు సంబంధించి 50 రోజుల కార్యక్రమం జరిగి చాలా రోజులైంది. ఇన్నేళ్ల తర్వాత 'హనుమాన్'కు జరగడం సంతోషంగా ఉంది. ఒక సినిమా విజయం చాలా మంది జీవితాలను మారుస్తుంది. 'హనుమాన్' మా మొత్తం టీమ్‌కు పేరు తెచ్చింది. ఒకప్పుడు ఇలాంటి కార్యక్రమాలను సినిమా ప్రమోషన్స్ కోసం చేసేవాళ్లు. తమ మూవీ వారం రోజులు ఆడి, పెట్టిన డబ్బులు వస్తే చాలులే అనుకుంటున్న ఈ రోజుల్లో 50 రోజుల ఫంక్షన్ చేయడం చాలా మంది నిర్మాతల్లో నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. నా మొదటి సినిమా 'అ!' మంచి విజయాన్ని అందుకుని, విమర్శకులను సైతం మెప్పించింది. ఆ సమయంలో ఇలాంటి వేడుక చేయలేకపోయాం. ఆ మూవీ కమర్షియల్‌గా హిట్ కాలేదని చాలా మంది అనుకున్నారు. 'హనుమాన్' రీమాస్టర్ వెర్షన్ తీసుకొస్తున్నాం. అది ఇంకా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌కి ఈ మూవీ మంచి పునాది వేసింది. మీరిచ్చిన ప్రోత్సాహంతో క్వాలిటీ సినిమాలు చేస్తాం. సినిమా విడుదలైన దగ్గరి నుంచి మేము అస్సలు పార్టీ చేసుకోలేదు. అంతర్జాతీయంగానూ ఈ మూవీని ఎలా తీసుకువెళ్లాలా? అని ప్రయత్నాలు చేశాం. స్పెయిన్, జపాన్, చైనా డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాం. వాళ్లకూ ఈ మూవీ నచ్చింది. త్వరలోనే విడుదల చేస్తున్నాం. ప్రపంచదేశాల్లో తెలుగు మూవీ గొప్పతనాన్ని 'హనుమాన్' చాటబోతోంది"జై హనుమాన్'కు సంబంధించిన పని మొదలైంది. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తాం. ఇందులో హనుమంతుడే హీరో. 'హనుమాన్' క్లైమాక్స్ ఏవిధంగానైతే విపరీతంగా నచ్చిందో కొత్త మూవీ రెండున్నర గంటల పాటు అదే థ్రిల్, జోష్‌తో ఉంటుంది. కచ్చితంగా మీరు గర్వపడేలా సినిమా తీస్తా. మీరు అందించిన విజయాన్ని బాధ్యతగా తీసుకుని, 'జై హనుమాన్' తీర్చిదిద్దుతా' అని ప్రశాంత్ వర్మ అన్నారు.

## దేశభక్తితో తెరకెక్కిన చిత్రం ఆర్టికల్ 370 యామీ గౌతమ్ వెల్లడి




యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో ఆదిత్య సుహాస్ జంభాలె తెరకెక్కించిన చిత్రం 'ఆర్టికల్ 370' ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాపై కొన్ని దేశాలు నిషేధం విధించడం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. కొన్ని సన్నివేశాలు ఆందోళనకరమైన ధోరణిలో ఉన్నాయని అందుకే నిషేధించినట్టు సమాచారం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వార్తలపై స్పందించిన యామీ గౌతమ్ 'ఆర్టికల్ 370' దేశంపై ఉన్న భక్తితో తెరకెక్కించిన సినిమా అని తెలిపారు. 'సినిమా చూడకుండానే తీర్పు చెప్పేవారు ఉంటారు. కానీ ఆర్టికల్ 370 నిషేధాన్ని మేము ఊహించలేదు. ఇందులో ఆందోళనకరమైన సన్నివేశాలు లేవు. ప్రేరణ కలిగించే వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. మంచి సినిమా చూసి ఇంటికి వెళ్తున్నామన్న అనుభూతి ప్రేక్షకులకు కలుగుతుంది. అది మా చిత్రబృందానికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. సినిమా చూశాక తీర్పు చెప్పాలి కానీ ముందే ఎలా ఓ నిర్ణయానికి వస్తారు? ఈ సినిమా కశ్మీర్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రచారం కోసం చేసింది కాదు' అని యామీ గౌతమ్ వెల్లడించారు.కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో యామీగౌతమ్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో నటించారు. ప్రియమణి కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది.





## శశివదనే చిత్రం నుంచి పాట విడుదల

'పలాస 1978'లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత్ అట్లూరి కథానాయకుడిగా నటించిన చిత్రం 'శశివదనే'. కోమలి ప్రసాద్ కథానాయికగా నటిస్తోంది. 'మనసులో పుట్టే ప్రేమ మచ్చలేని దైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే' అంటూ హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమ కథాంశంగా తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 5న గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ పాటలు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'ఏమిటో ఏమిటో..' అనే పాటను విడుదల చేశారు. హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చేలరేగె భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమంలో పాట వచ్చే సందర్భంగా అనిపిస్తోంది. అదేంటో తెలుసుకోవాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే అంటున్నారు దర్శక నిర్మాతలు. పి.వి.ఎన్.ఎస్.రోహిత్ పాడిన ఈ పాటను కరుణాకర్ అడిగర్ల రాశారు. శరవణ వాసుదేవన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు.
÷బిరీ నాయుడు సమర్పణలో ంఉ ఫిల్మ్ కంపెనీ, ÷ూ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ (ంరతిబి|తీజీ ్ఘ÷÷జీపీనీనిటజీ), అభిలాష్ రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు. రైటర్, డైరెక్టర్ సాయి మోహన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో.. ఈ ప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఈ చిత్రంలో రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి మరియు దీపక్ ప్రిన్స్ కీలక పాత్రలు పోషించారు.

# భర్త విఘ్నేష్‌ను అన్‌ఫాలో చేసిన నయనతార



దక్షిణాదిన అగ్రనటీమణుల్లో వెలుగొందుతున్న నయనతార సామాజిక మాధ్యమాల్లో ఈమధ్యనే ఆరంగేట్రం చేశారు. ఆమె తన కవల పిల్లల ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్ లో మొదటి పోస్టుగా పెట్టి జాయిన్ అయ్యారు. ఆ తరువాత ఆమెకి వందల, వేల, లక్షల మంది అభిమానులు ఫాలో అవటం మొదలెట్టారు. ఈరోజు ఆమెకి ఇన్‌స్టాగ్రామ్ లో 78 లక్షల మంది ఫాలోవర్స్ (7.8 మిలియన్) వున్నారు. ఇప్పుడు నయనతార వార్తల్లో వున్నారు. ఎందుకంటే ఆమె తన భర్త విఘ్నేష్ శివన్ ని ఇన్‌స్టాగ్రామ్ లో అన్ ఫాలో చేశారు. ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియదు కానీ నయనతార అభిమానులు మాత్రం ఈ విషయంపై రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అదేదో పొరపాటున ఆలా అయింది అని అదేమంత పెద్ద విషయం కాదని ఇలా అనుకుంటున్నారు. కొందరైతే సాంకేతిక కారణాలు ఉండొచ్చు అని కూడా అంటున్నారు. ఇలా ఎవరికీ వారు అనుకుంటున్నా, నయనతార ఇన్‌స్టాగ్రామ్ లో మాత్రం ఆమె తన భర్తని ఫాలో అవుతున్నట్టు మళ్ళీ చూపిస్తోంది. ఏదైనా సాంకేంతిక లోపం వలన కొన్ని గంటలపాటు అన్ ఫాలో అయినట్టు కనిపించక పోవచ్చు అని కూడా అంటున్నారు. పని పరంగా చూస్తే నయనతార ఈమధ్యనే షారుఖ్ ఖాన్ తో నటించిన హిందీ సినిమా 'జవాన్' చాలా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'టెస్ట్' అనే సినిమాలో నటిస్తున్నారు, ఇందులో మాధవన్, సిద్దార్థ్, మీరా జాస్మిన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు. శశికాంత్ ఈ సినిమాకి దర్శకుడు.




## భార్య ఉపాసనకు రామ్ మసాజ్

### వైరల్‌గా మారిన వీడియో

మెగా కోడలు ఉపాసన కాళ్లకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మసాజ్ చేస్తున్న వీడియో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. ఈ సామెతనే గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి అంబానీ ఇంట పెళ్లికి హాజరైన విషయం తెలిసిందే. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో జరిగిన అనంత్ అంబానీ, రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్, ఉపాసనలతో పాటు పలువురు సెలబ్రిటీలు సందడి చేశారు. అంతకు ముందు ఈ వేడుకకు హాజరయ్యేందుకు ఎన్టీఆర్ దంపతులతో కలిసి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు చరణ్ దంపతులు. ఎన్టీఆర్ దంపతులు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఈవెంట్‌కు హాజరు కాగా, చరణ్ దంపతులు ఇలా అంబానీ ఇంట జరిగిన ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ లో సందడి చేశారు. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో చరణ్‌తో కలిసి ఉపాసన వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమయంలోనే.. తాజాగా ఈ మసాజ్ వీడియో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఉపాసన ఇటీవలే ఓ బిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో అలసిపోయిన ఉపాసనకు చరణ్ ఇలా మసాజ్ చేస్తూ కనిపించారు. చరణ్ మసాజ్ చేస్తుంటే.. ఉపాసన హాయిగా నిద్రపోతున్నారు. ఈ వీడియో చూసిన వారంతా
భార్య పట్ల రామ్ చరణ్ చూపిస్తున్న కేరింగ్ చూసి వావ్ అంటున్నారు. ఎంతటి స్టార్ అయినా భార్య కాళ్లు పట్టాల్సిందే అంటూ కొంతమంది సరదాగా కామెంట్స్ వేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## ఒకేకారులో ఎయిర్‌పోర్టులో దర్శనమిచ్చిన రామ్...చరణ్



చరణ్ గురించి తారక్, తారక్ గురించి చరణ్.. ఎన్నో విషయాలు షేర్ చేసుకుంటారు.. ఇప్పుడు మళ్లీ వారిద్దరూ ఒకే కారులో కనిపించి.. అందరినీ ఆశ్చర్యపరిచారు. తారక్, చరణ్ ఇద్దరూ వారి ఫ్యామిలీలతో కలిసి వేరు వేరు ఫంక్షన్స్‌కి హాజరయ్యే నిమిత్తం.. ఇద్దరూ కలిసి ఒకే కారులో ఎయిర్‌పోర్ట్‌కి రావడం విశేషంగా మారింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులు ముకేశ్ అంబానీ తనయుడు వివాహానికి హాజరయ్యే నిమిత్తం ముంబై.. తారక్, లక్ష్మి ప్రణతి దంపతులు బెంగళూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు పయనమయ్యారు. ప్రస్తుతం వారు గమ్యస్థలాలకు చేరుకున్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. అయితే ఆ ఈవెంట్స్ వెళ్లే నిమిత్తం.. చరణ్, తారక్ ఇద్దరూ ఒకే కారులో నుంచి దిగి ఎయిర్ పోర్ట్‌కు వెళుతున్న వీడియో ప్రస్తుతం బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. మరోసారి ఇద్దరూ వారి మధ్య ఉన్న బాండింగ్‌ని తెలియజేశారంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా అనంతరం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా తో ఓ సినిమా కమిటయ్యారు. తారక్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' అనే సినిమా, బాలీవుడ్‌లో 'వార్ 2' సినిమాలు చేస్తున్నారు. ప్రశాంత్ నీల్‌తో ఓ సినిమా కమిటై ఉన్నారు.



## బుల్లితెర నటుడు పవిత్రనాథ్

# కన్నుమూత

బుల్లితెర మీద అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్ లలో 'మొగిలిరేకులు' సీరియల్ లో 'దయ' పాత్రలో నటించిన, అందరికీ సుపరిచుడు అయిన పవిత్రనాథ్ కన్నుమూశారు. ఈ విషయాన్ని సహచర నటుడు ఇంద్రనీల్ భార్య మేఘన తన సామాజిక మాధ్యమం ద్వారా చెప్పడంతో అందరికీ తెలిసింది. 'ఈ వార్త నిజం కాకూడదు అని అనిపిస్తే ఎంతో బాగుండేది అనిపిస్తుంది. నువ్వు ఎంతో ముఖ్యమైన వ్యక్తివి మాకు, నువ్వు ఇలా మమ్మల్ని వదిలి వెళ్ళిపోవటం చాలా బాధగా వుంది. నీకు కనీసం వీడ్కోలు కూడా చెప్పలేకపోయాం,' అని పెట్టారు. ఇంద్రనీల్ భార్య తన సామాజిక మాధ్యమంలో పవిత్రనాథ్ గురించి పోస్ట్ పెట్టారు కానీ, పవిత్ర నాథ్ ఎలా మరణించింది, ఏమైంది అనే విషయాలు మాత్రం బయటకి రాలేదు అని తెలుస్తోంది. 'మొగిలి రేకులు' సీరియల్ తో పాటు ఇంకో సీరియల్ 'చక్రవాకం' లో కూడా పవిత్రనాథ్ నటించాడు. ఈ రెండు సీరియల్స్ అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్స్. ఇందులో ఆ నటులు నిజమైన పేర్లు కాకుండా, సీరియల్స్ లోని పాత్రల పేర్లే ప్రేక్షకులకి ఎక్కువ గుర్తుండిపోయాయి అని చెపుతూ వుంటారు.

# జేమ్స్ అండర్సన్ ముందు పలు రికార్డులు!



భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య గురువారం నుంచి 5వ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధర్మశాలలో జరిగే ఈ మ్యాచ్ లో ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ రాణిస్తే మూడు రికార్డులు లిఖించే అవకాశం ఉంది. ఆ రికార్డులు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఇంగ్లండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ వరుసగా విజయం సాధించింది. ఇప్పుడు 5వ మ్యాచ్‌కి ఇరు జట్లు ధర్మశాలలో తలపడేందుకు సిద్ధమయ్యాయి. 700 వికెట్ల ప్రపంచ రికార్డు: టీమిండియాతో జరిగే ఈ మ్యాచ్‌లో జేమ్స్ అండర్సన్ 2 వికెట్లు తీస్తే టెస్టు క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డు హోల్డర్‌గా నిలిచాడు జేమ్స్ అండర్సన్. 186 టెస్టు మ్యాచ్‌ల నుంచి మొత్తం 698 వికెట్లతో అండర్సన్ టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలుస్తాడు. 150 వికెట్ల ఘనత:

భారత్‌పై టెస్టు క్రికెట్‌లో 150 వికెట్లు తీయడానికి జేమ్స్ అండర్సన్‌కు కేవలం 3 వికెట్లు మాత్రమే అవసరం. టీమిండియాపై 38 టెస్టు మ్యాచ్‌లు ఆడిన జిమ్మీ.. ఇప్పటివరకు 147 వికెట్లు పడగొట్టాడు. 250 వికెట్ల రికార్డు: విదేశీ పిచ్‌లపై 250 టెస్టు మ్యాచ్‌లు పూర్తి చేసేందుకు అండర్సన్‌కు ఇంకా 8 వికెట్లు అవసరం. టీమిండియాతో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లు పడగొట్టితే ప్రత్యేక రికార్డు లిఖించవచ్చు. 41 ఏళ్ల వయసులో కూడా ఫిట్‌గా కనిపిస్తూ ప్రపంచ రికార్డ్‌కు చేరువలో ఉన్నాడు. ధర్మశాలలో భారత్‌తో జరుగుతున్న చివరి టెస్టు మ్యాచ్‌లో 2 వికెట్లు పడగొటితే.. 700 వికెట్లు తీసి ప్రత్యేక ఫీట్ సాధించిన లిస్టులో చేరుతాడు.

స్క్వాడ్‌లు:

భారత జట్టు: యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ(కెప్టెన్), శుభమన్ గిల్, రజత్ పటీదార్, సర్ఫరాజ్ ఖాన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్(కీపర్), రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, అక్షర్ పటేల్, శ్రీకర్ భరత్, వాషింగ్టన్ సుందర్ , దేవదత్ పడిక్కల్, ఆకాష్ దీప్.

ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్(కెప్టెన్), బెన్ ఫోక్స్(కీపర్), టామ్ హార్ట్లీ, ఆలీ రాబిన్సన్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్, మార్క్ వుడ్, రెహాన్ అహ్మద్, డేనియల్ లారెన్స్ , గుస్ అట్కిన్సన్.



## ఎన్నికల్లో పోటీ చేయడం లేదు: యువరాజ్

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోతాను పోటీ చేయనున్నట్లు మీడియాలో వచ్చిన వార్తలను భారత స్టార్ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఖండించారు. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నియోజకవర్గం నుండి బీజేపీ తరపున పోటీదారుగా యువరాజ్ పేరు ఉన్నట్లు ఇటీవల వార్తలు వ్యాపించారు. అయితే రెండుసార్లు ప్రపంచ కప్ విజేత అయిన యువరాజ్.. ఈ వార్తలను ఖండించారు. యువరాజ్ తన యువికెన్ ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తానని చెప్పాడు. "మీడియా నివేదికలకు విరుద్ధంగా, నేను గురుదాస్‌పూర్ నుండి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు" అని యువరాజ్ పోస్ట్‌లో రాశాడు. రాజకీయాల కన్నా ప్రజలకు సాయం చేయడమే తనకు ఇష్టం అని, 'యువీకెన్?' ఫౌండేషన్? ద్వారా.. తన దాతృత్వ ప్రయత్నాలను కొనసాగించేందుకు కట్టుబడి ఉన్నట్టు పునరుద్ఘటించాడు. భారత మాజీ క్రికెటర్ యువరాజ్? సింగ్, తన తల్లి షబ్నమ్ సింగ్?తో కలిసి ఇటీవలే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై విపరీతంగా చర్చలు జరిగాయి. గురుదాస్?పూర్? నుంచి ఆయన పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరుగా సాగాయి.



## రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా: గంభీర్

తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు బీజేపీ ఎంపీ, భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ తెలిపారు. ఈ మేరకు బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ ఆయన ఎక్స్ ట్వీట్ చేశారు. 'క్రికెట్ పైల పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకే రాజకీయాలకు దూరమవుతున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మోదీ , అమిత్ షాకుకృతజ్ఞతలు' అని ఆయన పేర్కొన్నారు. కాగా గంభీర్ ప్రస్తుతం తూర్పు ఢిల్లీ ఎంపీగా కొనసాగుతున్నారు. గౌతమ్ గంభీర్ 2019 మార్చి 22న భారతీయ జనతా పార్టీలో చేరి 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థిగా తూర్పు ఢిల్లీ నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అర్విందర్ సింగ్ లవ్లీపై 3,90,391 ఓట్ల మెజారిటీతో తొలిసారి లోక్‌సభ సభ్యుడిగా గెలిచారు.

## ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన రికార్డు



ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. కంగారూ జట్టు సారథిగా 100 వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో డారిల్ మిచెల్‌ను ఔట్ చేసిన కమిన్స్ 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో ఈ ఘనతకు చేరువైన పదో కెప్టెన్ గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు భార త మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ షాన్ పొలాక్, పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్, వెస్టిండీస్ ఆల్ రౌండర్ జేసన్ హోల్డర్లు ఈ ఫీట్ సాధించారు. కెప్టెన్గా వందకు పైగా వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పాక్ మాజీ సారథి ఇమ్రాన్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇమ్రాన్ 71 ఇన్నింగ్స్ లో 187 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ 58 ఇన్నింగ్స్ ల్లో 111 వికెట్లు తీయగా.. షాన్ పొలాక్ 50 ఇన్నింగ్స్ ల్లో 103 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్ నాయకత్వంలో ఆసీస్ సంచలన విజయాలు సాధించింది. 2023లో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్లో భారత జట్టును ఓడించిన కమిన్స్ సేన టెస్టు గదను సొంతం చేసుకుంది. అనంతరం వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమిండియను చిత్తు చేసి ఆరోసారి విశ్వ విజేతగా అవతరించింది.



## టెస్టుల్లో చరిత్ర సృష్టించిన ఐర్లాండ్

పసికూన ఐర్లాండ్ కొత్త చరిత్ర సృష్టించింది. టెస్టుల్లో తొలి విజయాన్ని నమోదు చేసింది. దుబాయ్ వేదికగా అఫ్గానిస్తాన్ తో జరిగిన ఏకైక టెస్టులో ఐర్లాండ్ 6 వికెట్లతో ఘన విజయం సాధించింది. 2018లో టెస్ట్ హోదా పొందిన ఐర్లాండ్.. ఆరేళ్ల నిరీక్షణకు తెరదించి తొలి విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్లో ఆఫ్గాన్ పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఐర్లాండ్ 31.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

ఆండీ బాల్ బిర్నీ (58 నాటౌట్‌బీ 96 బంతుల్లో 5 ఫోర్లు) చివరి వరకు ఉండి తమ జట్టును విజయతీరాలకు చేర్చాడు. అతనికి లోర్కాన్ టక్కర్ (27 నాటౌట్) మంచి సహకారం అందించాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 218 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ (55), గుర్బాజ్ (46), నూర్ అలీ జద్రాన్ (32) రాణించారు. ఇక తొలి ఇన్నింగ్స్ లో అఫ్గాన్ 155 పరుగులకే కుప్పకూలగా.. తర్వాత ఐర్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్ లో 263 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఐరిష్ జట్టుకు 108 పరుగుల ఆధిక్యం లభించింది. ఇక ఈ మ్యాచ్లో 8 వికెట్లతో సత్తా చాటిన ఐర్లాండ్ బౌలర్ మార్క్ అడైర్కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు వరించింది.

## తేలనున్న రిషబ్ పంత్ భవితవ్యం



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ 2022 నుంచి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉంటున్నాడు. కారు ప్రమాదం తర్వాత త్వరగా కోలుకున్న రిషబ్ పంత్, ఇప్పుడు రాబోయే %ఖూూ% 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడబోతున్నాడు. దీని కోసం అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఎదురుచూస్తున్నారు. అయితే దీనికి ముందు, ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సౌరవ్ గంగూలీ కీలక అప్‌డేట్ ఇచ్చారు. టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. తాను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు. అందుకే నేషనల్ క్రికెట్ అకాడమీ (%చీజూ%) అతనికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇస్తుంది. రిషబ్ పంత్ ఫిట్‌నెస్ పరీక్ష మార్చి 5న (అంటే 48 గంటల తర్వాత) జరగనుంది. దీని తర్వాత మాత్రమే మేం పంత్ కెప్టెన్సీ కోసం బ్యాకప్ ఎంపికను పరిశీలిస్తామం. కాబట్టి మేం పెద్దగా హైప్ సృష్టించడం లేదు. అతని ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఎదురు చూస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు. సౌరవ్ గంగూలీ ఇంకా మాట్లాడుతూ.. మరి పంత్ ఎలా చేస్తాడో చూడాలి. అతను ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మాత్రమే అతను ఢిల్లీ క్యాపిటల్స్ క్యాంపులో చేరగలడు. అందువల్ల మనం పెద్దగా అంచనా వేయలేం. వికెట్ కీపింగ్ విషయానికి వస్తే, మాకు కుమార్ కుషాగ్రా, రికీ భుయ్, షాయ్ హోప్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి అద్భుతమైన ఎంపికలు కూడా ఉన్నాయంటూ చెప్పుకొచ్చాడు. రిషబ్ పంత్ 2022 సంవత్సరం చివరిలో డిసెంబర్ నెలలో ఢిల్లీ నుంచి రూర్కీ ఇంటికి వెళ్తుండగా ఘోర కారు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన నుంచి పంత్ ప్రాణం తృటిలో బయటపడింది. కానీ, ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అనేక శస్త్రచికిత్సల తర్వాత, అతను మళ్లీ మైదానంలోకి రావాలని ప్లాన్ చేశాడు. పంత్ గత రెండేళ్లుగా క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్నాడు. అతని పునరాగమనం కోసం అభిమానులందరూ ఎదురుచూస్తున్నారు. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే %ఖూూ% 2024 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి మ్యాచ్ మార్చి 23న జరగనుంది. ఈ మ్యాచ్‌లో పంత్ పునరాగమనం చేస్తారని అందరూ ఎదురు చూస్తున్నారు.

## సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి ఇషాన్ ఔట్



భారత యంగ్ క్రికెటర్ ఇషాన్ కిషన్‌ను బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్ జాబితా నుంచి తొలగించడంతో అతని భవిష్యత్తు ప్రమాదంలో పడింది. కిషన్ మానసిక అలసట కారణంగా దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ నుంచి వైదొలిగాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. జాతీయ జట్టుకు ఆడేందుకు అనుమతించకపోతే దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లను అనుమతించాలని బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇషాన్ దీనిని పట్టించుకోలేదు. పాండ్యా సోదరులతో కలిసి %ఖూూ% 2024 కోసం సిద్ధం చేయడానికి బరోడాకు బయలుదేరాడు. కిషన్ ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీసీసీఐ అతడిని వార్షిక ఒప్పందం నుంచి తప్పించింది. బరోడాతో జరిగిన రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్‌లో ముంబై తరపున ఆడనందుకు ఇషాన్ కిషన్ మాత్రమే కాకుండా శ్రేయాస్ అయ్యర్ కూడా %దీజజ×% నుంచి తీవ్రమైన చర్యను ఎదుర్కొన్నాడు. ఇద్దరూ వారి కాంట్రాక్ట్‌ల నుంచి తొలగించబడ్డారు. స్టార్ ఆటగాళ్లను తొలగించడానికి బీసీసీఐ స్పష్టమైన కారణాన్ని వెల్లడించలేదు. కానీ, ఆటగాళ్లను కాంట్రాక్ట్‌కు పరిగణించలేదని ధృవీకరించింది. ఇప్పుడు, %జుూాచీజతీఅఎఅటశీ% లో ఒక నివేదిక ప్రకారం, %దీజజ×% ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ సందర్భంగా ఇషాన్ కిషన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో ఆడాలని కిషన్‌ను బీసీసీఐ కోరింది. కానీ, వికెట్ కీపర్-బ్యాటర్ దీనికి కూడా నో చెప్పాడంట. టెస్టు క్రికెట్ ఆడేందుకు ఇంకా సిద్ధంగా లేనంటూ చెప్పినట్లు తెలుస్తోంది. కిషన్ నిరాకరించిన తర్వాత, బోర్డు కేఎస్ భరత్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌ను ఎంపిక చేసింది. మార్చి 7 నుంచి భారత్-ఇంగ్లండ్ ఐదో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. రాహుల్ ఇంకా ఫిట్‌నెస్‌ను తిరిగి పొందకపోవడంతో ఆటకు దూరంగా ఉన్నాడు. క్వాడ్రిస్ప్ స్నాయువు గాయంపై నిపుణుల అభిప్రాయాన్ని తీసుకోవడానికి రాహుల్ లండన్ వెళ్లాడు. అలాగే, నాలుగో టెస్టు నుంచి విశ్రాంతి తీసుకున్న పేసర్, వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్టుకు తిరిగి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి రానున్నాడు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com